విశాఖపట్టణం
శుక్రవారం 24 ఏప్రిల్ 2026

For a pure tomorrow..

జయ జయహే

jayajayahey.in సంపుటి: 9 సంచిక: 90 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

# హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా లిసా గిల్

## 25న బాధ్యతలు స్వీకరణ

## అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు

(అమరావతి - జయజయహే)



రాష్ట్ర హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ లిసా గిల్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో ..'ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ లిసా గిల్‌కు నా హృదయపూర్వక అభినందనలు. ఇదొక చారిత్రాత్మక మైలురాయి. న్యాయవ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా ..మిగతా 2లో



# ఓటింగ్‌తో రికార్డు బద్దలు

## తమిళనాడు, బెంగాల్ లో పోటెత్తిన ఓటర్లు

## తమిళనాడులో 90 శాతం దాటిన ఓటింగ్

## వెస్ట్ బెంగాల్ లోనూ 90 శాతం పైనే

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు మునుపెన్నడూ లేని విధంగా అద్భుతమైన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 234 నియోజకవర్గాల్లో ఒకే విడతలో జరిగిన పోలింగ్ రికార్డు స్థాయి దిశగా దూసుకుపోయింది. సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి ఇది 85 శాతాన్ని మించిపోయి సరికొత్త రికార్డును సృష్టించింది. పోలింగ్ సందర్భాం తమిళనాడు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. రాజధాని చెన్నైలో కూడా గతంలో కంటే భిన్నంగా ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ముఖ్యంగా చెన్నైలోని ఆర్.కె నగర్ (87.12%), పెరంబూర్ (86.72%) నియోజకవర్గాల్లో భారీ ఓటింగ్ నమోదైంది. ఈ భారీ పోలింగ్ శాతానికి ప్రధాన కారణం ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ . దీని ద్వారా సుమారు 10 శాతం వరకు ఉన్న బోగస్ ఓట్లు, మరణించిన వారి ఓట్లు , అడ్రస్ మారిన వారి పేర్లను తొలగించి జాబితాను క్లీన్ చేశారు. ఫలితంగా ..మిగతా 2లో

# ఇమేజ్.. డ్యామేజ్..!

## రాజకీయ అనిశ్చితిలో గంటా

## టీడీపీలో స్థానం లేదు

## చందనోత్సవంలో ప్రాధాన్యత లేదు

## గంటా భవిష్యత్తు పై గందరగోళం



(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

గంటా శ్రీనివాసరావు గురించి పెద్దగా ఎవరికీ చెప్పనవసరం లేదు. ఎందుకంటే ఆయన పొలిటికల్ హిస్టరీ.., క్రేజ్.., ఎలక్షన్ ప్లానింగ్.. రాజకీయ వ్యూహాలు తెలుగు రాష్ట్రాల్లో అందరికీ సుపరిచితమే. అలాంటి నేత ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ జరిగితే తనకు ఛాన్స్ దక్కకపోతుందా అని ఆయన ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇదే సమయంలో మంత్రి పదవి రావడం కాదు కదా అసలు ఉన్న పొజిషన్ కు ఊస్టింగ్ వచ్చే దుస్థితి దాపురించడం కలవరపెడుతోంది. రెండు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నా సరే ఓటమి అంటే తెలియని నాయకుడు గంటా. అలాగే జిల్లాలో పోటీ చేసిన స్థానం నుంచి తిరిగి పోటీ చేయకుండ్డా విజయకేతాన్ని ఎగురవేసిన ఆయన రాజకీయ చతురత తెలియని వారు ఎవరూ లేరు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ, తెలుగుదేశం ప్రభుత్వంలోనూ మంత్రిగా పని చేసారు. ప్రజారాజ్యం కాంగ్రెస్ లో విలీనం కావడంతో ఆయన సమయంలో గంటా మంత్రి పదవిని జాక్ పాట్ గా కొట్టేసి ప్రభుత్వంలో చక్రం తిప్పారు. ఆతర్వాత మళ్లీ ఎన్నికలకు ముందు టీడీపీలో చేరిపోయి 2014లో మినిస్టర్ గా కొనసాగారు. 2019 ఎన్నికల్లో గంటా విశాఖ నార్త్ నుంచి గెలిచినా సరే, టీడీపీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకోవడంతో మంత్ర పదవి లేక ఎమ్మెల్యేగా కొనసాగారు. 2024 ఎన్నికల్లో సైతం ఆయన గెలిచినా, పార్టీ కూడా అఖండ విజయం సాధించినా సరే తాను కోరుకునే మంత్రి పదవి రాలేదు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న తరుణంలో పార్టీ పదవులను భర్తీ చేసింది. పని తీరు ఆధారంగా కీలక వ్యక్తులకు ఉన్నత పదవులు కట్టబెట్టామంటూ ఆ పార్టీ అధినేత చంద్రబాబు, యువ నేత లోకేశ్ పదే పదే ప్రకటిస్తున్నారు. ఇటీవల టీడీపీ కమిటీలను ప్రకటించింది. పార్టీకి గుండెకాయ వంటి పొలిట్ బ్యూరో సహా, జాతీయ, రాష్ట్ర కమిటీలను గ్రాండ్ గా రిలీజ్ చేసింది. అయితే ఈ కమిటీల్లో సీనియర్లను కొనసాగిస్తూనే, జూనియర్లకు కూడా పట్టం కట్టారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అంతా బాగానే ఉన్నా టీడీపీలో కీలకంగా వ్యవహరించిన గంటా శ్రీనివాసరావుకు ఇప్పుడు పార్టీలో ఎటువంటి పొజిషన్ లేకుండా పోయింది. అటు పొలిట్ బ్యూరో, ఇటు జాతీయ, రాష్ట్ర కమిటీల్లో ఏ పదవి దక్కలేదు. పోనీ గంటాకు బదులుగా ఆయన కుమారుడు రవితేజకు అయినా సరే యూత్ కోటా లో చాన్స్ ఇచ్చారంటే అదీ లేదు. తండ్రీ కొడుకులిద్దరికీ టీడీపీ అధిష్టానం మొండి చేయి ..మిగతా 2లో

# వైసీపీ కిల్లర్ పార్టీ... దూరం పెట్టండి

## ఉత్తరాంధ్రలో ప్రతిరోజూ పెట్టుబడుల పండుగే

## అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా మారుస్తాం

## విద్యుత్ భారాన్ని భరిస్తున్నాం... విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తున్నాం

## నాడు ప్రొక్లెయిన్లతో కూల్చివేతలు... నేడు అభివృద్ధి పనులు

## అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నాం

## రాంబిల్లిలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్‌కు చెందిన రెండు ప్లాంట్లకు సీఎం చంద్రబాబు భూమిపూజ



( అనకాపల్లి - జయజయహే)

ప్రజలపై విద్యుత్ భారాన్ని వేయకుండా... ఆ భారాన్ని ప్రభుత్వం భరిస్తోందని... అలాగే విద్యుత్ ఛార్జీలను తగ్గించేందుకు కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. జాతి నిర్మాణంలో భాగంగా రెన్యూవబుల్ ఎనర్జీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని సీఎం చెప్పారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం జెడ్ చింతువలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థకు చెందిన రెండు ప్లాంట్ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నాయుడు గరువారం ..మిగతా 7లో



# కొత్త పింఛన్లకు ముహూర్తం

## జూన్ నుంచి దరఖాస్తుల స్వీకరణ

## వితంతువులు, దివ్యాంగులకు ఛాన్స్

## కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్

2

# ఐఏఎస్‌గా కొనసాగడానికి వీల్లేదు

## ఉద్యోగుల పట్ల రాగద్వేషాలు సరికాదు

## పదోన్నతులు కల్పించకుండా ఫైళ్లు తొక్కిపెడతారా

## కోర్టులన్నా సరే గౌరవం లేకుంటే ఎలా

## సీనియర్ ఐఎఎస్ అహ్మద్ బాబుపై హైకోర్టు నిప్పులు



# అనంతబాబు కోసం గాలింపు

## రంగంలోకి నాలుగు బృందాలు

## అరెస్టు కోసం దళిత సంఘాలు డిమాండ్

(అమరావతి - జయజయహే)

దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్య కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు, వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబు కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. నాలుగు బృందాలుగా ఏర్పడి ఏడు ప్రాంతాల్లో గాలిస్తున్నాయి. మరో వైపు అనంతబాబును తక్షణమే అరెస్టు చేయాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మెల్సీ పదవిని రద్దు చేయాలన్నారు. రాష్ట్రంలో పలు చోట్ల అనంతబాబుకు వ్యతిరేకంగా దళిత సంఘాలు నిరసన చేపట్టాయి. సోదాలు: దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో అబద్ధపు సాక్ష్యం చెప్పాలని సాక్షులను బెదిరించిన అనంతరం పరారైన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ కోసం పోలీసుల వేట కొనసాగుతోంది. బెదిరింపులపై ఇప్పటికే అతడిపై కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాల దృశ్యాల ఆధారంగా జల్లెడ పడుతున్నారు. విశాఖ, విజయవాడ ప్రాంతాలకు వెళ్లి, అనంతబాబు ..మిగతా 2లో

# పెట్రో, డీజిల్ ధరలను పెంచబోం

## ఎన్నికలు పూర్తి కాగానే పెంచే యోచన ఫేక్

## ఆ ఆలోచన ప్రభుత్వానికి లేనే లేదు.. ఫేక్ న్యూస్ ను నమ్మవద్దు




(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

సాధారణంగా ఎన్నికలు వస్తున్నాయంటే చాలు, ధరల పెరుగుదలపై రకరకాల ఊహాగానాలు మొదలవుతాయి. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్ ధరల విషయంలో సామాన్యులు ఎప్పుడూ ఆందోళనగానే ఉంటారు. తాజాగా, ప్రస్తుతం జరుగుతున్న పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే ఇంధన ధరలు లీటరుకు సుమారు రూ. 25 నుంచి రూ. 28 వరకు భారీగా పెరుగుతాయని కొన్ని వార్తలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలు, హర్మూజ్ జలసంధి మూసివేత ఇందుకు కారణాలంటూ ఆ వార్తల సారాంశం. దీనిపై .మిగతా 2లో

# ఒంటిమిట్ట అర్చకులకు నోటీసులు

## జగన్‌ను కలసి ప్రత్యేక ఆశీర్వచనం

## సీరియస్‌గా తీసుకున్న దేవాదాయ శాఖ

2

## కూటమి పాలనపై జగన్

# పోరాటానికి శ్రీకారం

అమరావతి (జయ జయహే)



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇటీవల పెద్ద చర్చకు దారితీసిన అంశం జగన్చేసిన ఘాటు విమర్శలు. రాష్ట్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం పాలనలో విఫలమైందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ప్రజల ఆశలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిందని ఆయన తెలిపారు. జగన్ మాట్లాడుతూ, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి ముఖ్య రంగాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని అన్నారు. రైతులకు సరైన మద్దతు ధరలు ఇవ్వడంలో వైఫల్యం, విద్యార్థులకు ..మిగతా 4లో

# ఇమేజ్.. డ్యామేజ్..!

**మొదటి పేజీ తరువాయి...**

చూపింది. ఉత్తరాంధ్రలోని సీనియర్ లీడర్లకు లేదా, వారి వారసులకు పార్టీలోని ఏదో ఒక పొజిషన్ కట్టబెట్టారు. కానీ గంటాకు, ఆయన కుమారుడుకు పార్టీలో ప్లేస్ లేకుండా చేసారు. గతంలో గంటా పార్టీలో కీలక బాధ్యతలను నెరవేర్చారు. కానీ ఇప్పుడు జీరో అయ్యారు. విశాఖ జిల్లా పరిధిలో ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ లేని వారికి, యువ నాయకులకు పార్టీలోని కీలక పదవులు ప్రకటించారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడుగా కొనసాగింపును ఇచ్చారు. అనకాపల్లి జిల్లాలో పరిధిలో హోం మంత్రి అనిత పొలిట్ బ్యూరో లో ఉన్నారు. అయ్యన్న పాత్రుడు స్పీకర్ గా ఉన్నందున ఆయన కుమారుడు చింతకాయల విజయ్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవిని ఇచ్చారు. పొరుగు జిల్లాల్లో కూడా సీనియర్లకు, వారి వారసులకు ఏదో రకంగా అవకాశం కల్పించారు.

ఇప్పటికే మంత్రి పదవి లేక అల్లాడుతున్న గంటా శ్రీనివాసరావుకు, ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో స్థానం లేకుండా చేయడం ఆయన రాజకీయ జీవితంపై చావుదెబ్బ కొట్టిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాజకీయంగా ఎంతో ఎత్తుకు ఎదిగి, ఎన్నో పదవులు చేపట్టినా సరే ఇప్పుడు ఏ పదవి లేకుండా కేవలం భిమిలీ ఎమ్మెల్యేగా మాత్రమే మిగిలిపోవడం గంటాకు ఏమాత్రం మింగుడుపడటం లేదు. తనకు పదవి రాలేదని, ఇవ్వలేదని బహిరంగంగా గంటా బయటకు చెప్పుకునే పరిస్థితి కూడా లేదు. అలాగనే ఒంటరిగా కుమిలిపోలేని రాజకీయ దుర్భరస్థితిలో ఆయన చిక్కుకుపోయారు. ఇది చాలదన్నట్టుగా తాజాగా సింహాచలంలోని శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చందనోత్సవం వ్యవహం మూలుగుతున్న గంటాపై తాటి పండు పడినట్లు అయింది. ఉత్సవాల నిర్వహణలో ఆయనకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వకపోవడం మరింత అసహనానికి గురి చేస్తోందట. తన నియోజకవర్గ పరిధిలోకి వచ్చే సింహాచల ఆలయ ఉత్సవాల్లో హోం మంత్రి అనిత అంతా తానై రివ్యూలు చేయడం, ఆదేశాలు జారీ చేయడం వంటివి చేయడంతో గంటా కక్కలేక, మింగ లేక గుటకలు వస్తూన్నారని రాజాకీయవర్గాల్లో టాక్ నడుస్తోంది. ఇందుకు బలమైన కారణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నిజానికి సింహాచలం అప్పన్న ఆలయం గంటా పరిధిలోనే ఉంది. ఆయనే కీలక నిర్ణయాలు తీసుకుని ఉత్సవాలను ముందుండి నడిపించాల్సి ఉంది. కానీ పొరుగు జిల్లాలో ఉన్న హోం మంత్రి అనితను తెచ్చపెట్టి ఉత్సవాలను జరిపించడం తనను అవమాన పరచడమేనని గంటా గుర్రుగా ఉన్నారట. అందుకే ఎంతో పరమ పవిత్రంగా భావించే సింహాచలేశుని చందోనోత్సవం రోజున అప్పన్న నిజరూప దర్శనానికి కూడా గంటా ఆలయానికి రాలేదని చెబుతున్నారు. కావాలనే ఆ రోజును పని పెట్టుకుని విశాఖలో తాను లేనట్లుగా పార్టీ వర్గాలకు సమాచారం ఇచ్చి వెళ్లిపోయారంటున్నారు. అంతేకాదు చందనోత్సవ వ్యవహారం కేవలం గంటాకు మాత్రమే కాదు విశాఖలోని కూటమి ఎమ్మెల్యేందరికీ అసంతృప్తి కలిగించిందట. వీఐపీ దర్శనాల కోసం ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాస్ లను డిమాండ్ చేసారు. అయితే అధికారులు మాత్రం ఒక్కో ఎమ్మెల్యేకు కేవలం పది మాత్రమే జారీ చేసారట. దీంతో కొందరు నేతలు జిల్లా కలెక్టర్ అభిషక్త కిశోర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారట. ఉన్నతాధికారుల అదేశాల మేరకే తాను పాసులు జారీ చేసానని, తన సొంత నిర్ణయం ఏమీ లేదని తేల్చి చెప్పడంతో అంతా హతాసులయ్యారట. గంటా శ్రీనివాసరావు గ్యాంగ్ కొందరు చందనోత్సవ దర్శన పాస్ లు ఏకంగా 200 వరకు క్షవాలని కలెక్టరేట్ అధికారులను డిమాండ్ చేసారట. అధికారులు నో చెప్పడంతో, విషయం తెలుసుకున్న గంటా కూడా ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవడానికి ఇష్ట పడలేదట. ఇలా చందనోత్సవ నిర్వహణ పట్ల భక్తులంతా హ్యాపీగా ఉన్నా, ప్రజాప్రతినిధ్నిలు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారని టాక్ జోరుగా సాగుతోంది. మొత్తానికి తన పొలిటికల్ కేరీర్ లో షార్ట్ టెర్మ్ ఎన్నో హైట్స్ చూసిన గంటా శ్రీనివాసరావు, ఇప్పుడు డౌన్ ఫాల్ ఉన్నారనే గాసిప్ ఊపందుకుంది. ఆయన ఇమేజ్ ఇప్పుడు పూర్తిగా డ్యామేజీ అయ్యే ప్రమాదం తరుమకు వస్తోంది. ముందుగా తాను కోరుకునే మంత్రి పదవి ఇవ్వకుండా పక్కన పెట్టడం, ఓ వైపు పార్టీ కమిటీల్లో స్థానం లేకుండా చేయడం, మరోవైపు ఆయన నియోజకవర్గంలో జరిగే చందనోత్సవ నిర్వహణలో ఆయన పాత్ర లేకుండా చేయడం పట్ల గంటా డీప్ ధింకింగ్ లో ఉన్నారట. కాలం కలసి రానపుడు తాడే పామై మెడకు చుట్టుకుంటుందనే సామెతను గుర్తు చేసుకుంటూ గడుపుతున్నారుట. కూటమి సర్కారు సెకండ్ హాఫ్ లోనైనా సరే గంటాకు ఏదైనా ఛాన్స్ దక్కుతుందేమో చూడాలి మరి..



# పెట్రో, డీజిల్ ధరలను పెంచబోం

**మొదటి పేజీ తరువాయి...**

కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందిస్తూ, ఇదంతా కేవలం 'ఫేక్ న్యూస్' అని తేల్చి చెప్పింది. పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఈ ప్రచారాన్ని ఖండిస్తూ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే ఆలోచన లేదా ప్రతిపాదన ప్రస్తుతం ప్రభుత్వం వద్ద లేదని స్పష్టం చేసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరల హెచ్చుతగ్గుల ఆధారంగా కోటక్ ఇన్స్టిట్యూషనల్ ఈక్విటీస్ లాంటి సంస్థలు ఇచ్చిన అంచనాలను తప్పుగా అర్థం చేసుకుని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఈ వార్తలను సృష్టించారని కేంద్రం మండిపడింది. పౌరులలో భయాందోళనలు కలిగించేలా ఇలాంటి తప్పుడు కథనాలను వ్యాప్తి చేయడం దురదృష్టకరమని పేర్కొంది. గత కొన్నేళ్లుగా అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరిగినప్పటికీ, ప్రభుత్వ రంగ చమురు సంస్థలు సామాన్యులపై భారం పడకుండా అనేక చర్యలు తీసుకున్నాయని ప్రభుత్వం గుర్తు చేసింది. ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా, ఇంధన ధరల స్థిరీకరణ కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని వెల్లడించింది. అలాగే గడిచిన నాలుగేళ్లలో భారత్ మాత్రమే పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పులు చేయలేదని తెలిపింది. కాబట్టి, సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఇలాంటి నిరాధారమైన వార్తలను నమ్మవద్దని, వాటిని ఇతరులకు షేర్ చేయవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఏదైనా అధికారిక సమాచారం కోసం ప్రభుత్వ వెబ్‌సైట్లు లేదా విశ్వసనీయ వార్తా సంస్థలను మాత్రమే అనుసరించాలని సూచించారు.

# ఒంటిమిట్ట అర్చకులకు నోటీసులు

### జగన్‌ను కలసి ప్రత్యేక ఆశీర్వచనం

### సీరియస్‌గా తీసుకున్న దేవాదాయ శాఖ

**(కడప - జయజయహే)**

ఒంటిమిట్ట కోదండ రామాలయ అర్చకులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి ఆశీర్వచనం అందించడం ప్రస్తుతం టీటీడీలో పెను దుమారం రేపుతోంది. ఈ ఘటనపై టీటీడీ ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. వైఎస్సార్ కడప జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఒంటిమిట్ట కోదండ రామాలయానికి చెందిన అర్చకులు ఎ. శ్రావణ్ కుమార్, వీణా మనోజ్ కుమార్, కె. పార్థసారథిలు ఇటీవల పులివెందులకు వెళ్లారు. అక్కడ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి ఆయనకు వేద ఆశీర్వచనం అందించారు. అయితే, టీటీడీ పరిధిలో పనిచేసే అర్చకులు ఎవరైనా సరే ఇతర ప్రాంతాలకు వెళ్లి ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలంటే ఉన్నతాధికారుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి. కానీ, ఈ ముగ్గురు అర్చకులు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, అనుమతి తీసుకోకుండా వెళ్లడం నిబంధనల ఉల్లంఘనగా అధికారులు భావిస్తున్నారు. కేవలం ఆశీర్వచనం ఇవ్వడమే కాకుండా, ఆలయానికి సంబంధించిన అత్యంత పవిత్రమైన శేష వస్త్రాన్ని, రాములోరి తోమాలను, ముత్యాల తలంబ్రాలను జగన్‌కు అందజేశారు. సాధారణంగా ఇవి ప్రభుత్వం తరపున అధికారికంగా లేదా అత్యున్నత హోదాలో ఉన్న వ్యక్తులకు ప్రోటోకాల్ ప్రకారం అందజేయాల్సి ఉంటుంది. అర్చకులు తమ స్వంత నిర్ణయంతో వీటిని తీసుకువెళ్లి అందజేయడం టీటీడీ నిబంధనలకు విరుద్ధమని, ఇది అర్చకుల అత్యుత్సాహమేనని అధికారులు పేర్కొంటున్నారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన టీటీడీ ఉప కార్యనిర్వహణాధికారి ఎ. ప్రశాంతి సంబంధిత అర్చకులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. టీటీడీ నిబంధనలను అతిక్రమించి, రాజకీయ నాయకుల నివాసాలకు వెళ్లి ఆశీర్వచనాలు అందించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు, సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించినందుకు గాను వివరణ కోరారు. నోటీసులు అందుకున్న అర్చకులు శ్రావణ్ కుమార్, మనోజ్ కుమార్, పార్థసారథిలు రెండు రోజుల్లోగా తమ వివరణను లిఖితపూర్వకంగా సమర్పించాలని అధికారులు ఆదేశించారు. వారిచ్చే సమాధానం సంతృప్తికరంగా లేకపోతే తదుపరి క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంది.



# కొత్త పింఛన్లకు ముహూర్తం

### జూన్ నుంచి దరఖాస్తుల స్వీకరణ

### వితంతువులు, దివ్యాంగులకు ఛాన్స్

### కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్

**(అమరావతి - జయజయహే)**

కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నవారికి కూటమి ప్రభుత్వం శుభవార్త అందించింది. కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు జూన్ నుంచి అవకాశం కల్పించనుంది. ఆ నెల నుంచి కొత్త పింఛన్లను మంజూరు చేసేందుకు సిద్దమవుతోంది. ముందుగా వితంతువులు, దివ్యాంగులకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించనుంది. ఆ తర్వాత వృద్ధాప్య పింఛన్ల కోసం దరఖాస్తులను ఆహ్వానించనుంది. జూన్ 12వ తేదీకి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతోంది. దీంతో ఆ రోజు నుంచి వితంతు పింఛన్లను మంజూరు చేయాలని భావిస్తోంది. రాష్ట్రంలో 1.53 లక్షల మంది వితంతు పింఛన్ కోసం అర్హత సాధించినట్లు ప్రభుత్వం గుర్తించింది. వీళ్లు పింఛన్ల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఎట్టకేలకు ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేసేందుకు రెడీ అవుతుండటంతో.. వారందరికీ లబ్ది చేకూరనుంది.

1.53 లక్షల మందికి పింఛన్లు అందించాలంటే నెలకు రూ.61 కోట్లు అవసరమవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. ముందుగా వితంతువులకు పింఛన్లు మంజూరు చేయనుండగా.. ఆ తర్వాత దివ్యాంగులకు అందించనుంది. దివ్యాంగుల కోటాలో పింఛన్ల కోసం లక్ష మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇక మొత్తం 28 కేటగిరీల్లో ప్రభుత్వం పింఛన్లను మంజూరు చేస్తోంది. వీటికి దాదాపు 10 లక్షల మంది దరఖాస్తు చేసుకునే అవకాశముంది. వీరందరికీ పింఛన్లను ఇవ్వాలంటే నెలకు రూ.400 కోట్ల వరకు ఖర్చు కానుంది. అంటే ఏడాదికి రూ.4,800 కోట్లు ఖర్చు అవుతుంది. దీంతో ప్రభుత్వం ముందుగానే అంచనాలను సిద్ధం చేసుకుని కొత్త పింఛన్లను జారీ చేయాలని చూస్తోంది. అయితే రాష్ట్రంలో 6.50 లక్షల మంది దివ్యాంగుల కోటాలో పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఒక లక్ష మంది అనర్హులుగా ఉన్నట్లు ప్రభుత్వ విచారణలో తేలింది. దీంతో వీరి పింఛన్లను తొలగించడంపై ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంది.

**అన్నీ ఆన్‌లైన్ ద్వారానే..**

ఇప్పటికే సదరం సర్టిఫికేట్ల జారీని డిజిటల్ విధానంలో ప్రభుత్వం జారీ చేసింది. స్లాట్ల బుకింగ్, సర్టిఫికేట్ల జారీని ఆన్‌లైన్ చేసింది. ఇక నుంచి ఆన్‌లైన్ ద్వారా సదరం సర్టిఫికేట్ల కోసం స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు. వైద్య పరీక్షల కోసం ఒక టైమ్ కేటాయిస్తారు. ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి ఆ టైమ్‌కి వైద్య పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. అనంతరం ఆన్‌లైన్‌లోనే సదరం సర్టిఫికేట్‌ను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. గతంలో గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి ఆఫ్‌లైన్ విధానంలో స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి వచ్చేది. దీని వల్ల ప్రక్రియ ఆలస్య అవుతుంది.

# ఓటింగ్‌తో రికార్డు బద్దలు

**మొదటి పేజీ తరువాయి...**

2021లో ఉన్న 6.30 కోట్ల ఓటర్ల సంఖ్య ఈసారి 5.70 కోట్లకు తగ్గినప్పటికీ, వాస్తవ ఓటర్ల భాగస్వామ్యం పెరగడం వల్ల పర్సంటేజీ గణనీయంగా పెరిగిందని భావిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ముఖ్యాంశం దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం . తొలిసారి బరిలోకి దిగిన ఈ పార్టీ యువతలో, ముఖ్యంగా మొదటిసారి ఓటు వేస్తున్న వారిలో విపరీతమైన క్రేజ్ నింపింది. విజయ్ ఓటు వేసేందుకు నీలాంకరైలోని పోలింగ్ కేంద్రానికి వచ్చినప్పుడు అభిమానులు పోటెత్తడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. విజయ్ రాకతో డీఎంకే, అన్నాడీఎంకే మధ్య సాగే సంప్రదాయ పోరు కాస్తా త్రిముఖ పోటీగా మారి ఓటింగ్ శాతం పెరగడానికి దోహదపడింది.

**బెంగాల్ లో..**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ గురువారం అసాధారణ పోలింగ్ పర్సంటేజీతో ముగిసింది. రాష్ట్రంలోని 16 జిల్లాల్లోని 152 నియోజకవర్గాల్లో జరిగిన ఈ పోలింగ్‌లో ఓటర్లు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పోలింగ్ ముగిసే సమయానికే దాదాపు 90 శాతం ఓటింగ్ నమోదు అయింది. చివరి నిమిషంలో క్యూలైన్లలో ఉన్న వారికి అవకాశం కల్పిస్తే ఈ సంఖ్య 92 శాతానికి పైగా చేరే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ముర్షిదాబాద్ జిల్లా 91.36 శాతం ఓటింగ్‌తో అగ్రస్థానంలో నిలిచింది. కూచ్ బెహార్ (90%), బంకురా (90%), ఝార్గ్రామ్ (90.53%) వంటి జిల్లాల్లో కూడా ఓటర్లు పోటెత్తారు. ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద కిలోమీటర్ల మేర క్యూలైన్లు కనిపించింది. 2021 ఎన్నికలతో పోలిస్తే ఓటర్ల జాబితా ప్రక్షాళన జరిగిన తర్వాత కూడా ఇంత భారీ స్థాయిలో ఓటింగ్ నమోదు అవడం అందర్నీ ఆశ్చర్యపరిచింది.



# కనకదుర్గమ్మ ను దర్శించుకున్న ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా

**విజయవాడ (జయ జయహే)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా గురువారం సాయంత్రం ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్నారు. క్షేత్రానికి చేరుకున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు దుర్గమ్మ దేవస్థాన ఈఓ వికె శీనా నాయక్ ఘన స్వాగతం పలికారు. శ్రీ పునేఠా అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందజేయగా,ఈవో శీనా నాయక్ శ్రీ అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని బహుకరించారు. దర్శనానంతరం ఆయన ఆలయ పరిసరాలను పరిశీలించి, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఈవోను అడిగి తెలుసుకున్నారు...




# ఐఏఎస్‌గా కొనసాగడానికి వీల్లేదు

### ఉద్యోగుల పట్ల రాగద్వేషాలు సరికాదు

### పదోన్నతలు కల్పించకుండా ఫైళ్లు తొక్కిపెడతారా

### కోర్టులన్నా సరే గౌరవం లేకుంటే ఎలా

### సీనియర్ ఐఎఎస్ అహ్మద్ బాబుపై హైకోర్టు నిప్పులు

**(అమరావతి - జయజయహే)**

ప్రభుత్వంలోని సీనియర్ ఐఏఎస్ అధికారి అహ్మద్ బాబుపై రాష్ట్ర హైకోర్టు నిప్పులు చెరిగింది. ఉద్యోగుల పట్ల రాగద్వేషాలతో వ్యవహరించే వ్యక్తి ఐఏఎస్ అధికారిగా కొనసాగడానికి వీల్లేదని ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు చేసింది. చట్టం అన్నా, కోర్టు ఉత్తర్వులన్నా ఆయనకు గౌరవం లేదని న్యాయస్థానం మండిపడింది. బీపీసీ నిర్వహించి, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించకుండా ఫైళ్లను తొక్కిపెడతారా? ఇది ఉద్యోగులను వేధించడం కాదా? వారి జీవితాలతో ఆటలాడుతారా? అంటూ ధర్మాసనం నిలదీసింది. అహ్మద్ బాబుపై ఇన్ని ఆరోపణలు వస్తున్నా ప్రభుత్వం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎందుకు మౌనంగా ఉన్నారని కోర్టు ప్రశ్నించింది. ఆయన్ను ఇంకా అదే పోస్టులో ఎందుకు కొనసాగిస్తున్నారని, ఇటువంటి వారిని తక్షణమే 'లూప్‌లైన్'లో వేయాలని సూచించింది. అహ్మద్ బాబుపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతామని హైకోర్టు హెచ్చరించింది. ఒకవేళ ఆరోపణలు నిజమని ఆధారాలు ఉంటే, ఆయన్ను సర్వీసు నుంచి డిస్మిస్ చేయాలని కూడా ఆదేశిస్తామని స్పష్టం చేసింది. అహ్మద్ బాబు వ్యవహారంపై బాధితుడు/పిటిషనర్ ఇచ్చిన వినతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇప్పటి వరకు తీసుకున్న చర్యలేమిటో తమ ముందు ఉంచాలని అడ్వకేట్ జనరల్ ను కోర్టు ఆదేశించింది. ఒకవేళ మాకు అధికారం ఉంటే ఇప్పుడే అహ్మద్ బాబును సస్పెండ్ చేసేవాళ్లమని కోర్టు వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ వ్యవహారంపై తదుపరి విచారణను హైకోర్టు రేపటికి వాయిదా వేసింది. ఉన్నత స్థాయి అధికారిపై న్యాయస్థానం ఇంత కఠినంగా స్పందించడం ఇప్పుడు ఏపీ అధికార వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా లిసా గిల్

**మొదటి పేజీ తరువాయి...**

ఒక ముఖ్యమైన అడుగు పడింది. జస్టిస్ గిల్ తన సుదీర్ఘ కెరీర్‌లో సివిల్, క్రిమినల్, రాజ్యాంగ పరమైన అనేక అంశాలను సమర్థవంతంగా నిర్వహించారు. న్యాయ వ్యవస్థ పట్ల తనకున్న నిబద్ధతతో ఎంతో గౌరవాన్ని సంపాదించుకున్నారు. జస్టిస్ లిసా గిల్ చట్టబద్ధమైన పాలనను కాపాడుతూ.. విజ్ఞతతో, చిత్తశుద్ధితో న్యాయాన్ని అందిస్తూ.. స్ఫూర్తిదాయకమైన, ప్రభావవంతమైన పదవీకాలాన్ని కొనసాగించాలని కోరుకుంటున్నాను' అని రాసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా లిసా గిల్ నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయశాఖ బుధవారం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఈ నియామకం ఈ నెల 25 నుంచి అమల్లోకి వస్తుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఈనెల 24న పదవీ విరమణ చేయనున్నారు. 25 నుంచి జస్టిస్ లిసా గిల్ హైకోర్టు సీజేగా వ్యవహరించనున్నారు.

# అనంతబాబు కోసం గాలింపు

**మొదటి పేజీ తరువాయి...**

సన్నిహితుల నివాసాల్లో సోదాలు చేసినట్లు తెలిసింది. ఈ కేసులో అనంతబాబుకు సుప్రీంకోర్టు షరతులతో ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ రాజమహేంద్రవరం కోర్టులో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ల సుబ్బారావు పిటిషన్ దాఖలు చేశారు. శుక్రవారం విచారణ జరగనుంది. అదే రోజున హత్య కేసులో అభియోగాల నమోదు చేయాల్సి ఉండడంతో అనంతబాబు తప్పకుండా కోర్టుకు వచ్చే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఇప్పుడు అజ్ఞాతంలో ఉన్నా కోర్టుకు వచ్చినప్పుడు అరెస్టు చేసే అవకాశం ఉంది. అనంతబాబు బెయిలు రద్దు చేయాలంటూ విశాఖ గాజువాకలో విదసం ఐక్యవేదిక నాయకులు నిరసన తెలిపారు. ఎమ్మెల్సీ అనంతబాబు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సాక్షులను బెదిరించిన కేసులో వైఎస్సార్సీపీ నాయకులు కడియాల చిన్నబాబు, సతీశ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమచారం. వైఎస్సార్సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కడియాల చిన్నబాబు మాజీ మంత్రి కురసాల కన్నబాబుకు అత్యంత సన్నిహితుడని తెలుస్తోంది.

# ప్రతి ఒక్కరూ అరణ్య మిత్రులుగా మారండి





- ప్రకృతి వనరుల పరిరక్షణ మన బాధ్యత
- ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం అవసరం
- సంకల్ప కళా గ్రామం ప్రతి ఒక్కరూ సందర్శించాలి
- పి. మల్లిఖార్జునరావు, ఎపి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు

**పెందుర్తి (జయ జయహే)**

ప్రతి ఒక్కరూ అరణ్య మిత్రులుగా మారండి అని ఎపి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, విశ్రాంత ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పి. మల్లిఖార్జునరావు పిలుపునిచ్చారు. బుధవారం విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం పెదగాడికి చేరువ లో ఉన్న సంకల్ప కళా గ్రామాన్ని అయిన సందర్శించి మాట్లాడారు. ప్రకృతి వనరుల పరిరక్షణ మన బాధ్యత అన్నారు. ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం అవసరం అని వివరించారు. ప్రతి ఒక్కరూ సమస్త జీవరాశిని కాపాడుకోవాలి, ఏ జీవి అంతరించినా మానవాళి మనుగడకే ప్రమాదం అని వివరించారు. గ్రీన్ డేల్ విద్యా సంస్థ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రకృతి వల్ల కలిగే ప్రయోజనాలు తీసుకోవలసిన అవసరం ఉంది అన్నారు. అడవులను సుందర్శించడం ద్వారా చాలా అవగాహన వస్తుంది అని వివరించారు. సంకల్ప కళా గ్రామం ప్రతి ఒక్కరూ సందర్శించాలి. అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా కట్టె గానుగ ద్వారా నూనెలు తయారు చేయడం తిలకించారు, ఔషధ మొక్కలు పరిశీలించారు, ప్రకృతి ఆధారంగా తయారు చేసిన రంగులతో బట్టలు తయారు చేయడం, బొమ్మలు తయారు చేయడం పరిశీలించారు. అనంతరం సంకల్ప ప్రతినిధులు ఆకుల చలపతి రావు, పార్వతి, జమీలియా, గోవర్ధన పురం గోశాల ప్రతినిధి దొడ్డా మహేష్, గో ఆధారిత వ్యవసాయ దారుల సంఘం అధ్యక్షులు, దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, మేంగోమేన్ అప్పాజీ, కోకో కేన్ ప్రతినిధి రాజశేఖర్, జనరేషన్ యువ ప్రతినిధి నరేష్, ప్రకృతి వ్యవసాయదారులు ప్రసాద్, నరేష్, విశ్వనాథ్, శ్రీనివాస్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం లతొ చర్చించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సబ్ డివిజ‌ఒ శ్రీ వాణీ పాల్గొన్నారు.





## ప్లాస్టిక్ భూతన్ని తరిమి కొడదాం

**విశాఖపట్నం (జయ జయహే)**

ఏ డి సి నల్లనయ్య ఆదేశాల మేరకు 25 వార్డులో శానిటరీ ఇన్స్పెక్టర్ లావేటి సత్యవతి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం మనం వినియోగించిన ప్లాస్టిక్ పదార్థాలను తిని మూగజీవులు పక్షులు చనిపోతున్నాయని తెలుపుతూ ప్లాస్టిక్ కవర్లు వాడడం మానేస్తే పర్యావణాన్ని కాపాడగలమని టిఫిన్ షాప్ కి వెళ్లిన చికెన్, మటన్ షాప్స్ కి వెళ్ళినప్పుడు గుడ్డ కవర్లులేక స్టీల్ బాక్సులు పట్టుకొని వెళ్తారని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఎక్స్ కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్, ఇసరపు వాసు, ఉమాశంకర్ , ప్రకాష్ అలాగే సెక్రెటరీస్ అనురాధ, నారాయణ, సతీష్, సూపర్వైజర్స్ సారిపిల్లి సంతోష్ , రాము, ఈశ్వరరావు, యశ్వంత్ తదితర యువత పాల్గొన్నారు



## ఆడారి గ్రంధం...
## మహిళా సాధికారతకు దోహదం

**శతాబ్ది ఉత్సవాల్లో**

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రశంస**

**విశాఖపట్నం, ఏప్రిల్ 23, జయ జయహే**

ఏయూ లా కాలేజీ పూర్వ విద్యార్థి డాక్టర్ ఆడారి కిషోర్ కమార్ రాసిన 'మహిళా సాధికారతపై రాజ్యాంగ మరియు ఇతర చట్టాల ద్వారా ఒక సామాజిక-న్యాయ అధ్యయనం' అనే గ్రంధ పరిశోధనాత్మక దృక్పథం బాగుందని భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యా వైభవానికి ప్రతీకగా నిలిచిన ఆంధ్రా యూనివర్శిటీ శతాబ్ది ఉత్సవాల్లో గురువారం బీచ్ రోడ్‌లోని కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన విశిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు ను కలసి ఈ గ్రంధాన్ని ఆడారి అందజేశారు. ఈ గ్రంథంలో మహిళల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణలు, మరియు చట్టపరమైన సాధికారతపై సమగ్ర విశ్లేషణ చేయబడిన అంశాలను వెంకయ్యనాయుడు ప్రత్యేకంగా అభినందించారు. సామాజిక సమస్యలపై చట్టపరమైన అవగాహన పెంపొందించే విధానం, మహిళా సాధికారతకు దోహదపడే అంశాలను ప్రశంసిస్తూ, డా. కిషోర్ కుమార్ అకాడమిక్ కృషిని మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా డా. ఆడారి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఏయూ తన విద్యా ప్రస్థానానికి బలమైన పునాది వేసిందని, సమాజ సేవా దృక్పథాన్ని పెంపొందించిందని పేర్కొన్నారు. తన గ్రంథం ద్వారా మహిళల హక్కులపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు.



## ఘనంగా మోధమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ట
# మహోత్సవాలు

**మాడుగుల ఏప్రిల్ 23 జయ జయహే**

మాడుగుల మండలం గాజురాయి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ దేవత శ్రీ మోదకొండమ్మ వారి ఆలయ ప్రారంభోత్సవము అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, కార్యక్రమాలు శిఖర కలశ ప్రతిష్ట కార్యక్రమం గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తులు సమక్షంలో ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఈ యాగ కార్యక్రమాలు నిర్వహించి ఉదయం ఏడు గంటల 49 నిమిషాలకు ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించారు. శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవంలో అనేకమంది భక్తులు పాల్గొని శిఖరం నుంచి జారిపడే బూరెలు కోసం ఎంతో ఆశగా ఎదురుచూసి వాటిని స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చుట్టుపక్కల ప్రాంతాల కేంద్రం భక్తులతో పాటు మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం ఉత్తరాంధ్ర అధ్యక్షురాలు కే అనురాధ, ఎంపీపీ టీవీ రాజారాం, జడ్పిటిసి కె రమణమ్మ, మాజీ ఎంపీపీ వి ధర్మజా, పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు, మాజీ సర్పంచ్ పెంటకోట జగన్నాధ రావు, వాసవి క్లబ్ ఐపిసి ఎస్ శ్రీనివాసరావు, బి శ్రీనివాసరావు, బర్రె రామానాయుడు, శ్రీనాధ సతీష్ ప వెంకటరమణ, శ్రీనాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా ఈ నెల 22న ఆలయ ప్రాంగణంలో ఆగమశాస్త్రం ప్రకారం ప్రత్యేక యాగా కార్యక్రమాలు నిర్వహించారు.



# పీఎం జన్ మన్ పనులు అసంపూర్తి


**కొయ్యురు :(జయ జయహే)న్యూస్ ఏప్రిల్ 24**

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం, వెలగలపాలెం పంచాయతీ పరిధిలోని రావిమానుపాలెం గ్రామానికి పీఎం జన్ మన్ పథకంలో భాగంగా పీవీటీజీ కోటాలో మంజూరైన వాటర్ ట్యాంక్ పనులు అసంపూర్తిగా వదిలేయడంపై సామాజిక కార్యకర్త అర్జున్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పీఎం జన్ మన్ కింద పీవీటీజీ కోటాలో వాటర్ ట్యాంక్ మంజూరైంది. బోర్ మాత్రమే తవ్వి వదిలేశారు. నెలలు గడుస్తున్నా వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి కాలేదు. ఈ గ్రామంలో 30 ఏళ్లుగా ఆదివాసీలు నివాసం ఉంటున్నారు. అయినా ఇప్పటికీ సరైన మంచినీటి సదుపాయం లేదు. వేసవి సమీపిస్తుండటంతో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై ఇదివరకే సంబంధిత అధికారులతో మాట్లాడామని, అయినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని మండిపడ్డారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, మండల అధికారులు వెంటనే స్పందించి త్వరితగతిన నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీరియస్ యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించారు. సమస్యను పరిశీలించిన సమయంలో మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ మచ్చల మంగతల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈనెల 26 నుంచి వెంకన్న
# కళ్యాణ మహోత్సవాలు

**ఆస్తులు ఉన్న ఆదాయం సున్న.. భక్తులపైన ఆధారం**


**మాడుగుల ఏప్రిల్ 23 జయ జయహే**



మాడుగుల లో గల పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఈనెల 26వ తేదీ నుంచి నిర్వహించనున్నారు. మే రెండో తేదీ వరకు నిర్వహించే ఈ కళ్యాణ మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ ప్రధాన అర్చకులు అరవెల్లి రఘునాథచార్యులు కోరుతున్నారు. ఆలయాలు దేవాదాయ శాఖ పరిధిలో ఉండడంతో గత కొన్నేళ్ల నుంచి ఆలయ కమిటీలు లేకపోవడంతో స్థానికంగా గల కొంతమంది యువకులు ముందుకు వచ్చి ఉత్సవ కమిటీ గా ఏర్పడి స్వామివారి కల్యాణ మహోత్సవాలు ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రజల ఆదరాభిమానాలతోనే స్వామివారి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. పూర్వం మాడుగుల మహారాజు వారి పాలనలో ఈ ఆలయం పదిమంది అర్చకులు ఇతర సిబ్బందితో దేదీప్య మానంగా వెలిగింది. స్వామివారి ధూప దీప నైవేద్యాలు నిమిత్తం మహారాజ వారు 200 పైగా ఎకరాలు భూమినీ కేటాయించినప్పటికీ దాని నుంచి పైసా ఆదాయం లేకుండా పోయింది. అలాగే దేవదాయ శాఖ అధికారులు కూడా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో కనీసం ధూపదీప నైవేద్యాలుకి కానీ ఇలాంటి కళ్యాణ మహోత్సవాలకు కానీ ఎటువంటి నిధులు సమకూర్చడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని ఉండి ఏమీ లేని వాడిగా భగవంతుడు మిగిలిపోతున్నాడు. మాడుగుల్లో దేవదాయ శాఖ పరిధిలోగల దేవాలయాలకు సుమారు 1200 ఎకరాలు భూ వసతి ఉన్నప్పటికీ వాటి వలన ఉపయోగం లేకుండా పోతుందని భక్తులు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తగు చర్యలు చేపట్టి ఆలయాలకు కమిటీలు ఏర్పాటు చేసి ఆలయాల వద్ద భూములు, ఆస్తుల వివరాలతో బోర్డు ఏర్పాటు చేసి వాటిపై పూర్తి అధికారం కమిటీలకు అప్పగించాలని భక్తులు కోరుతున్నారు. లేని ఎడల ఆస్తులన్నీ అన్యాక్రాంతమవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అనేక భూములు అన్యాక్రాంతమై చేతులు మారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మే1 నుండి విద్యార్థులకు
# ప్రత్యేక వేసవి యోగా శిక్షణ తరగతులు

**చోడవరం ఏప్రిల్ 23 జయ జయహే**



అనకాపల్లి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం నిర్వహణలో చోడవరం ఉషోదయ విద్యాసంస్థల ప్రాంగణంలో మే 1 నుండి 31 వరకు విద్యార్థులకు వేసవి యోగ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు యోగ గురువు పుల్లేటి సతీష్ గురువారం తెలిపారు. చోడవరం పరిసర ప్రాంతంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఆసక్తిగల విద్యార్థులు 9291276900 మొబైల్ నెంబర్ కి ఫోన్ చేసి ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. ఉదయం 7 గంటల నుంచి ఎనిమిది గంటల వరకు ఒక గంట పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ యోగా శిక్షణ ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత జ్ఞాపకశక్తి మంచి ఆలోచన విధానం చక్కటి పెరుగుదల మంచి ఆహారం మీద అవగాహన మంచి అలవాట్లు ఆరోగ్యం ఆనందం పెంపొందించుటకు ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని యోగా గురువు సతీష్ తెలిపారు.

## బ్యాంకు అధికారులు
# మీ వైఖరి ఏమిటి?

**డ్వాక్రా మహిళల వ్యక్తిగత ఖాతాలను హోల్డ్ చేయడం సరికాదు...**

**బ్యాంక్ అధికారుల తీరుపై వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నేత ఆగ్రహం**

**కొయ్యురు :(జయ జయహే )న్యూస్ ఏప్రిల్ 24**



అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం కొత్తపల్లి గ్రామంలోని డ్వాక్రా సంఘాల మహిళలు కృష్ణదేవిపేటలోని ఎస్బీఐ బ్యాంకులో లోన్లు తీసుకున్నారు. ప్రతి నెల ఒక్కో మహిళ రూ.1500 చొప్పున బ్యాంకుకు నగదు జమ చేస్తున్నారు. అయినప్పటికీ డ్వాక్రా మహిళల వ్యక్తిగత ఖాతాల్లో ఉన్న నగదును బ్యాంక్ అధికారులు హోల్డ్‌లో పెడుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రీమల గంగాధర్ ఆరోపించారు. లోన్ కట్టినా వ్యక్తిగత ఖాతాలు హోల్డ్ చేయడం బ్యాంక్ వారి లోపమా లేక లోన్లు ఇప్పించిన వెలిగు సంస్థల లోపమా అనేది తేల్చాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ప్రభుత్వం డ్వాక్రా మహిళల అభివృద్ధికి ప్రోత్సహిస్తుంటే, బ్యాంక్ ఉద్యోగులు మాత్రం వారికి అంతరాయం కలిగిస్తున్నారని విమర్శించారు. డ్వాక్రా మహిళలు లోన్ కట్టకపోతే గ్రూపు ప్రెసిడెంట్, సెక్రటరీలకు తెలియజేసి సంఘంతో చర్చించాలి. కానీ ముందస్తు సమాచారం లేకుండా వ్యక్తిగత ఖాతాలను హోల్డ్ చేయడం సరికాదని స్పష్టం చేశారు. ఖాతాలను హోల్డ్ చేసే ముందు కారణం ఏమిటో కస్టమర్లకు తెలియజేయాలి. వారితో సంప్రదింపులు జరిపిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలి. బ్యాంకు అధికారులు ప్రజల కోసం పనిచేయాలని చెప్పారు. కస్టమర్లు ఏదైనా సందేహం అడిగితే సరిగా స్పందించడం లేదు. ఈ పద్ధతిని మార్చుకోవాలి. కస్టమర్లు ఉంటేనే బ్యాంకుకు లాభాలు. కస్టమర్లను ఇబ్బంది పెట్టి బ్యాంకులకు చెడ్డ పేరు తేవద్దు. రాష్ట్రంలోని ఏ బ్యాంక్ అయినా ప్రజలకు అనుకూలంగా పనిచేయాలి. సమస్యతో వచ్చినప్పుడు మంచిగా స్పందించాలి అని చెప్పారు. ఈ కార్యక్రమం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రీమల గంగాధర్ పాల్గొన్నారు...



## వైసీపీ నేత ఎమ్మెల్సీ అనంతబాబును వెంటనే అరెస్ట్ చెయ్యాలి

**అరకులోయ: జయ జయహే.**

దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడైన ఎమ్మెల్సీ అనంతబాబు కు వెంటనే అరెస్టు చేయాలి అంటూ పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తో అరకు వేలి మండలం కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చెయ్యడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమనికి ముఖ్యఅతిథి గా అరకునియోజకవర్గం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ బొరిబోరి లక్ష్మి హాజరైన్నారు. అరకు వేలి మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు లోక్కోయి మహాదేవ్. అరకు ఎస్టి సెల్ అధ్యక్షులు కొములునాయుడు. డుంబ్రిగుడ మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఆనంద్ మాడగడ పంచాయతీ అధ్యక్షులు కొర్రా సుబ్బారావు. అరకు వేలి వైస్ ప్రెసిడెంట్ చందు. మాడగడ పంచాయతీ సీనియర్ నాయకులు బొరిబొరి పోతురాజు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చిలకల గడ్డ అంగన్వాడీ సెంటర్‌లో కలజాతర కార్యక్రమం

**ముఖ్యతిథిగా అనంతగిరి (ఎం పి పి )టీ. మితులపి**

**అనంతగిరి: జయ జయహే.**

అనంతగిరి మండలం చిలకలగెడ్డ గ్రామం నందు అంగన్వాడి సెంటర్ పరిధిలో కళా జాతర ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడమైనది. ఈ ప్రోగ్రాం లో ముఖ్యతిదిగా పాల్గొన్న ఎం పి పి మితుల మాట్లాడుతూ పోషన్ పక్వాడ భాగంగానిర్వహించిన కార్యక్రమం చాలా మంచి ఆలోచన దీన్ని మనం సద్వినియోగం చేసుకోవాలని బాల్యవివాహాలు గూర్చి పౌష్టిక ఆహారం గూర్చి అంగన్వాడి సెంటర్ ను ఎవరైతే లబ్ధిదారులు ఉంటారో వాళ్లకు వచ్చే (ఐవిర్ ఎస్) గూర్చి ఆడవాళ్ళకి చదువుకోవడం ఎంత అవసరమనీ మొబైల్స్ పిల్లలు వాడకూడదు అని జంక్ ఫుడ్ బయట దొరికే ఆహార పదార్థాలు తినకూడదని ఆడపిల్ల అయితే 18 సంవత్సరాలుమగ పిల్లలై అయితే 21 సంవత్సరాలు నిండితేగాని పెళ్లి చేసుకోకూడదు చాలా చక్కగా వివరించారు. కార్యక్రమంలో అనంతగిరి సిడిపిఓ ఎన్.సుగుణ మాజీ సర్పంచ్ ఎం.అప్పారావు. ఐసిడిఎస్ సూపర్వైజర్ జి కృష్ణవేణి పంచాయతీ కార్యదర్శి సచివాలయం స్టాప్ గ్రామ పెద్దలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగం ప్రోత్సహించాలి

**(సి.హెచ్.ప్రతాప్)**

ప్రస్తుత సమాజంలో శక్తి వినియోగం మానవ జీవనశైలిలో అంతర్భాగమైంది. వాహనాలు నడపాలన్నా, పరిశ్రమలు కొనసాగాలన్నా, నిత్యవసర విద్యుత్తు కావాలన్నా ఇంధనం తప్పనిసరి. అయితే, మనం దశాబ్దాలుగా ఉపయోగిస్తున్న బొగ్గు, పెట్రోల్, డీజిల్ వంటి శిలాజ ఇంధనాలు పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. వీటి దహనం వల్ల వెలువడే కార్బన్ డయాక్సైడ్, ఇతర విషవాయువులు వాతావరణంలో వేడిని పెంచి గ్లోబల్ వార్మింగ్‌కు దారితీస్తున్నాయి. హిమనీనదాలు కరిగిపోవడం, అకాల వర్షాలు, సముద్ర మట్టాలు పెరగడం వంటి పరిణామాలు మానవాళి మనుగడకే ప్రమాదంగా మారాయి. అంతేకాకుండా, ఈ ఇంధన వనరులు భూగర్భంలో పరిమితంగా ఉన్నాయి. మరో కొన్ని దశాబ్దాల్లో ఇవి పూర్తిగా హరించుకుపోయే అవకాశం ఉన్నందున, ప్రత్యామ్నాయ శక్తి వనరుల వైపు మళ్లడం అనేది కేవలం ఒక ఎంపిక కాదు, అది ఒక అనివార్యమైన అవసరం.

ప్రత్యామ్నాయ ఇంధనాలలో సౌర శక్తి అగ్రస్థానంలో నిలుస్తుంది. మన దేశం వంటి ఉష్ణమండల ప్రాంతాల్లో సంవత్సరంలో అత్యధిక రోజులు సూర్యరశ్మి పుష్కలంగా లభిస్తుంది. ఈ అనంతమైన శక్తిని ఒడిసి పట్టుకోవడానికి సౌర ఫలకాలను వాడటం ఎంతో లాభదాయకం. గతంతో పోలిస్తే ఇప్పుడు సౌర విద్యుత్తు ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా తగ్గాయి. ఇంటి పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడం వల్ల గృహ అవసరాలకు సరిపడా విద్యుత్తును సొంతంగా ఉత్పత్తి చేసుకోవచ్చు. ఇది విద్యుత్తు బిల్లుల భారాన్ని తగ్గించడమే కాకుండా గ్రిడ్ మీద ఒత్తిడిని తగ్గిస్తుంది. భారీ ఎత్తున సోలార్ పార్కులు నిర్మించడం వల్ల పారిశ్రామిక రంగానికి స్వచ్ఛమైన శక్తి అందుతుంది.

పవన శక్తి కూడా పర్యావరణ హితమైన ఇంధనంగా గుర్తింపు పొందింది. తీర ప్రాంతాలలో, ఎత్తైన ప్రదేశాలలో గాలి మరలను ఏర్పాటు చేయడం ద్వారా నిరంతరం విద్యుత్తును పొందవచ్చు. పవన శక్తి ఉత్పత్తిలో ఎటువంటి హానికర ఉద్గారాలు వెలువడవు. ఇది సహజ సిద్ధమైన వనరు కాబట్టి దీనివల్ల ప్రకృతి సమతుల్యతకు ఎటువంటి



భంగం కలగదు. సముద్ర తీర ప్రాంతాల్లో ఆఫ్-షోర్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టుల ద్వారా భారీ స్థాయిలో విద్యుత్తును ఉత్పత్తి చేసే అవకాశాలు మెరుగుపడుతున్నాయి. సౌర, పవన శక్తుల సమ్మేళనం ద్వారా నిరంతర విద్యుత్ సరఫరాను సాధించడం సాధ్యమవుతుంది.

రవాణా రంగంలో పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించడానికి బయో ఇంధనాలు అద్భుతమైన మార్గం. వ్యవసాయ వ్యర్థాలు, చెరకు పిప్పి, పాడైపోయిన ధాన్యం, జట్రోపా వంటి నూనె గింజల నుండి ఇథనాల్, బయో డీజిల్ తయారు చేయవచ్చు. పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలపడం (బ్లెండింగ్) వల్ల వాహనాల నుండి వెలువడే కాలుష్యం తగ్గుతుంది. దీనివల్ల విదేశాల నుండి ముడి చమురు దిగుమతి చేసుకోవడానికి వెచ్చించే భారీ విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు బలాన్ని ఇస్తుంది. ముఖ్యంగా రైతులకు తమ పంట వ్యర్థాల ద్వారా అదనపు ఆదాయం లభిస్తుంది, తద్వారా గ్రామీణ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

హైడ్రోజన్ ఇంధనం రాబోయే కాలంలో ఇంధన విప్లవానికి నాంది పలకనుంది. ముఖ్యంగా 'గ్రీన్ హైడ్రోజన్' తయారీలో ఎటువంటి కాలుష్యం ఉండదు. నీటిని విద్యుద్విశ్లేషణ చేయడం ద్వారా హైడ్రోజన్‌ను వేరు చేసి, దానిని ఇంధనంగా వాడుకోవచ్చు. భారీ ట్రక్కులు, విమానాలు, ఓడలు, స్టీల్ పరిశ్రమల వంటి చోట్ల విద్యుత్తు బ్యాటరీలు సరిపోవు, అటువంటి చోట్ల హైడ్రోజన్ అత్యంత సమర్థవంతంగా పనిచేస్తుంది. హైడ్రోజన్ ఇంధన కణాల (ఫ్యూయల్ సెల్స్) ద్వారా నడిచే వాహనాలు కేవలం నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తాయి, ఇది పర్యావరణానికి పరమౌషధం వంటిది.

విద్యుత్తు వాహనాల (ఈవీ) వాడకాన్ని ప్రోత్సహించడం నేటి తక్షణ అవసరం. నగరాల్లో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుతున్న తరుణంలో, ఎలక్ట్రిక్ కార్లు, ద్విచక్ర వాహనాలు, బస్సులు గొప్ప మార్పును తీసుకువస్తాయి. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, బ్యాటరీ సాంకేతికతలో వస్తున్న మార్పుల వల్ల వీటి ధరలు క్రమంగా తగ్గుతున్నాయి. ఛార్జింగ్ కేంద్రాల సంఖ్య పెరగడం వల్ల ప్రజల్లో వీటిపై నమ్మకం పెరుగుతోంది. శిలాజ ఇంధనాలతో నడిచే వాహనాల కంటే వీటి నిర్వహణ ఖర్చు చాలా తక్కువ. శబ్ద కాలుష్యం లేని ప్రయాణం మానసిక ప్రశాంతతను కూడా ఇస్తుంది.

ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగం వల్ల ఇంధన భద్రత ఏర్పడుతుంది. అంటే ఇతర దేశాలపై ఆధారపడకుండా మన శక్తి అవసరాలను మనమే తీర్చుకోవచ్చు. ఇది జాతీయ భద్రతకు, ఆర్థిక స్థిరత్వానికి కీలకం. నూతన ఆవిష్కరణల వైపు యువతను ప్రోత్సహించడం, పరిశోధనలకు నిధులు కేటాయించడం వల్ల తక్కువ ధరకే స్వచ్ఛమైన ఇంధనాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావచ్చు. అంతేకాకుండా, దేశీయంగా బ్యాటరీల తయారీ, సోలార్ ప్యానెల్స్ ఉత్పత్తిని పెంచడం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. శక్తి రంగంలో స్వయం సమృద్ధి సాధించడం వల్ల దేశం ఆర్థికంగా మరింత శక్తివంతంగా మారుతుంది. పర్యావరణ పరిరక్షణతో కూడిన అభివృద్ధి మాత్రమే శాశ్వతమైనది. పర్యావరణాన్ని కాపాడుకోవడం అంటే అది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడు తన జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. సౌర శక్తిని ఆదరించడం, కాలుష్య కారక వాహనాలను విడనాడటం ద్వారా మనం రాబోయే తరాలకు ఒక ఆరోగ్యకరమైన గ్రహాన్ని కానుకగా ఇవ్వగలం. ప్రకృతి వనరులను పొదుపుగా వాడుకుంటూ, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవడమే విజ్ఞత.

# కూటమి పాలనపై జగన్ పోరాటానికి శ్రీకారం

**మొదటి పేజీ తరువాయి...**

అవసరమైన సదుపాయాలు కల్పించడంలో లోపాలు, ఆసుపత్రుల్లో ప్రాథమిక వసతుల కొరత వంటి సమస్యలను ఆయన ప్రస్తావించారు. ముఖ్యంగా పేద ప్రజలు మరియు మధ్యతరగతి కుటుంబాలు ప్రభుత్వ విధానాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఇక ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పారదర్శకత లేకుండా ఉన్నాయని, అవినీతి పెరుగుతోందని ఆయన ఆరోపించారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా రాజకీయ ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకుంటున్నారని జగన్ అన్నారు. ఈ పరిస్థితిలో ఆయన ప్రభుత్వం మీద తన ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలని నిర్ణయించుకున్నారు. దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని ఆయన ప్రణాళిక రూపొందించారు. గ్రామ స్థాయి నుండి పట్టణాల వరకు ప్రజల మధ్యకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలనే లక్ష్యంతో పాదయాత్రలు, ప్రజా సభలు, సమావేశాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని ఆయన భావిస్తున్నారు. జగన్ తన పార్టీ నాయకులకు కూడా స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు. ప్రతి నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు చురుకుగా పనిచేసి ప్రజలతో నేరుగా మమేకం కావాలని సూచించారు. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు చేరవేయాలని కూడా ఆయన కోరారు. ఇకపై ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని సమీక్షించి, ప్రజలకు నష్టం కలిగించే చర్యలపై వెంటనే స్పందిస్తామని జగన్ తెలిపారు. ప్రజల హక్కులను కాపాడటంలో తమ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. మొత్తంగా చూస్తే, ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిస్థితి మరింత ఉత్కంఠభరితంగా మారుతోంది. జగన్ తీసుకున్న ఈ దూకుడు నిర్ణయాలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త మలుపుకు దారితీయవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. వచ్చే రోజుల్లో ఆయన చేపట్టబోయే కార్యక్రమాలు మరియు వాటికి ప్రజల స్పందన ఎలా ఉంటుందో చూడాలి.

# అభివృద్ధి పరుగులు... పెట్టుబడుల పండుగ






**సీఎం విజన్‌తో భారీ పరిశ్రమలు -- వేల ఉద్యోగాలకు దారి**

**రంగారెడ్డిని జిల్లాను మించే దిశగా అనకాపల్లి జిల్లా మారబోతోంది.**

**రాంబిల్లిలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్‌కు చెందిన ప్లాంట్ల భూమిపూజ కార్యక్రమంలో బహిరంగ సభలో తెలియజేసిన ఎంపీ సీఎం రమేష్**

**అనకాపల్లి (జయ జయహే)**

అనకాపల్లి జిల్లా అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతోందని, ప్రతిరోజూ పెట్టుబడుల పండుగ జరుగుతోందని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీ.ఎం రమేష్ తెలిపారు. రాంబిల్లి మండలం జెడ్ చింతువలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థకు చెందిన రెండు భారీ ప్రాజెక్టుల భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,మంత్రులు, శాసనసభ్యులు, కంపెనీ ప్రతినిధులతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మొత్తం రూ.5,400 కోట్ల పెట్టుబడితో ఈ ప్రాజెక్టులు అమలుకానున్నాయి. రూ.4,200 కోట్లతో 6.5 గిగావాట్ల సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్, రూ.1,200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్ట్‌ను సంస్థ ఏర్పాటు చేయనుంది. ఈ రెండు ప్రాజెక్టులను రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వీటి ద్వారా సుమారు 2,100 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

భూమిపూజ అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో అనకాపల్లి ఎంపీ మాట్లాడుతూ, అనకాపల్లి జిల్లా ప్రజల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అభివృద్ధిపై ఆయన చూపుతున్న దూరదృష్టి ప్రశంసనీయమన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం అనకాపల్లి జిల్లాను సమగ్రంగా




అభివృద్ధి చేస్తూ, యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. పారిశ్రామికంగా జిల్లా ఎదగడం ద్వారా వేలాది ఉద్యోగాలు సృష్టించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటికే నక్కపల్లి ప్రాంతంలో ఎన్ టి పి సి గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్, బల్క్ డ్రగ్ ప్రాజెక్ట్, మెటల్ స్టీల్ ప్లాంట్ వంటి భారీ పరిశ్రమలు స్థాపించబడుతున్నాయని, తాజా ప్రాజెక్టులు అభివృద్ధి వేగాన్ని మరింత పెంచుతున్నాయని చెప్పారు. గత ఐదేళ్లలో ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు కనిపించలేదని విమర్శిస్తూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఈ స్థాయి ప్రగతి జరగలేదన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు సంక్షేమ పథకాల అమలులోనూ ముందంజలో ఉందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో రాష్ట్రానికి భారీ పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పారిశ్రామిక వేత్తలకు అనుకూల వాతావరణం కల్పిస్తూ, అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ సురక్షిత కేంద్రంగా మారిందన్నారు. స్థానిక రైతులకు భరోసా ఇస్తూ, ఎలాంటి ఆందోళన అవసరం లేదని స్పష్టం చేశారు. భూముల విలువలు భవిష్యత్తులో అమాంతం పెరుగుతాయని, గతంలో రంగారెడ్డి జిల్లా ఎలా అభివృద్ధి చెందిందో అదే విధంగా అనకాపల్లి జిల్లా కూడా వేగంగా ఎదుగుతుందని తెలిపారు. అనకాపల్లి జిల్లా భవిష్యత్తులో రంగారెడ్డి జిల్లాను మించి అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారని వెల్లడించారు.

# మానవ అక్రమ రవాణ నిర్మూలించడం మన అందరి బాధ్యత

**చోడవరం ఏప్రిల్ 23 జయ జయహే**

మానవ అక్రమ రవాణా నిర్మూలించడం ప్రతి ఒక్కరు బాధ్యతనీప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ట్రైనింగ్ కోఆర్డినేటర్ అంబర్ సింగ్ అన్నారు. గురువారం చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను ఆదిలోనే అడ్డుకుంటే మన ఆడపిల్లలను రక్షించు కోవచ్చన్నారు. ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీని బారిన పడుతున్నారన్నారు. ముఖ్యంగా యువత.పిల్లలు ఆకర్షణకు గురై, పట్టణాలకువచ్చి వ్యభిచార గృహాలలో అమ్మబడుతున్నారనీ, వారిలో యువతులు ఎక్కువసంఖ్యలో ఉంటున్నారన్నారు.సైబర్ ట్రాఫికింగ్ ద్వారా ఈ అక్రమ రవాణా చాలా పెరిగి పోయింది, ముక్యంగా విద్యార్థులు అనవసరం అయినా అప్స్ ద్వారా పర్సనల్ ఫొటోస్ వీడియోస్ పంపడం ద్వారా సెక్స్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారన్నారు. మనశీ జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ప్రజలకు ఈ విషయాలపై అవగాహనా కల్పించాలని సూచించచారు.మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతో మంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరితమైనచర్య అన్నారు. దీనికి పేద మధ్య తరగతి అమ్మాయిలు, మహిళలు ఎక్కువ గా గురి అవుతున్నారు. సమాజంలో ప్రజలతో విద్యార్థులతో సన్నిహితంగా ఉండి గమనించి ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా విస్తరిస్తున్న జటిలమైన సమస్య కాబట్టి పిల్లలకు ఫోన్ ఉపయోగించడం ద్వారా వచ్చే నష్టాలను తెలియజేయాలి కోరారు. అనంతరం మానవ అక్రమరవాణా కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ



చేయించారు. విద్యార్థులకు మాత్రమే ఈ శిక్షణ ఇచ్చి వారి ద్వారా అమ్మాయిలకు అవగాహన కల్పించారు ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రజ్వల స్వచ్ఛంద ట్రైనింగ్ కోఆర్డినేటర్ అంబర్ సింగ్, చెన్న కేశవులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యవతి, సీనియర్ అధ్యాపకులు వి అప్పలనాయుడు,ఆంగ్ల అధ్యాపకులు హెచ్వో డి డాక్టర్ మల్లి బాబు సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్స డాక్టర్ రత్న భారతి, డి.మాల్యాద్రి,బి.పిచ్చమ్మ, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, డాక్టర్ సూర్యవతి, డాక్టర్ సంధ్యశ్రీ, డాక్టర్ వాసు దేవరాజు,డాక్టర్ శ్రీవెంకటేష్,సరస్వతీ, రామలక్ష్మి, కోమల, కామర్స్ శ్రీనివాసరావు, డాక్టర్ సంతోష్, హేమ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు వైఎస్ఆర్సిపి నూతన కార్యాలయం ప్రారంభం

**చోడవరం ఏప్రిల్ 23 జయ జయహే**

**చోడవరం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నూతన గృహ ప్రవేశ కార్యక్రమం శుక్రవారం నిర్వహించనున్నట్టు పట్టణ పార్టీ అధ్యక్షుడు దేవరపల్లి సత్య గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ , మాజీ మంత్రి, ఉమ్మడి విశాఖ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ కూరసాల కన్నబాబు, జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల మాజీ ఎమ్మెల్యే లు, మాజీ ఎంపీ లు, నియోజకవర్గ సమన్వయకర్త లు, శాసనమండలి సభ్యులు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ పరిశీలికులు, నియోజకవర్గల పరిశీలికులు, రాష్ట్ర జిల్లాలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు హాజరువుతారనీ తెలిపారు.కాబట్టి చోడవరం నియోజకవర్గంలో గల పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు మృతి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.**



# ఉషోదయ కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలు

**పోడవరం ఏప్రిల్ 23 జయ జయహే**

స్థానిక ఉషోదయ విద్యా సంస్థల్లో భాగమైన ఉషోదయ కాన్సెప్ట్ స్కూల్లో విద్యార్థుల విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచే గ్రాడ్యుయేషన్ డే వేడుకలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. చిన్నారులు గ్రాడ్యుయేషన్ గౌన్లు ధరించి, ఆత్మవిశ్వాసంతో వేదికపై నడుస్తూ తల్లిదండ్రులు, అతిథులను విశేషంగా ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, చైర్మన్ జె .రమణాజీ ముఖ్య అతిధిగా విచ్చేశారు. సందర్భంగా రమణాజీ మాట్లాడుతూ, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు తన ఆశీస్సులు అందించారు.ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థుల విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కృషి ఎంతో కీలకమని అభినందించారు. అనంతరశీ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు చైర్మన్ , డీన్ ఎస్. వి. వాసు పాల్గొని గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు మెమెంటోలు ప్రశంసాపత్రాలు ( గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను ) ప్రదానం చేశారు.చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, శాస్త్రీయ జానపద నృత్యాలు, వారి అందమైన వస్త్రధారణ అందరినీ ఆకట్టుకున్నాయి.

# నిబంధనలు పాటిద్దాం.... సురక్షితంగా గమ్యాన్ని చేరుద్దాం

**డుంబ్రిగుడ: జయ జయహే.**

అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్గర్ ఆదేశాల మేరకు గురువారం జాతీయ రహదారి 516 హైవే రోడ్డు మార్గంలో నడిపే వాహనదారులకు ప్రమాదాలు నివారణ చర్యలో భాగంగా స్థానిక ఎస్సై ఎల్. సురేష్ ఆధ్వర్యంలో ప్రమాదాలు జరిగే ప్రదేశంలో సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెంట్, సీటు బెల్టు, ధరించి సూసిక బోర్డు గమనించి వాహనాలు నడపాలని సూచించారు. రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని పేర్కొన్నారు. అనంతరం అరమ పంచాయితీ నడిమివలస గ్రామంలో




సందర్శించి గ్రామంలో ఉన్న యువకులు,మహిళలతో సమవేసమయ్యారు. మహిళల భద్రత మనందరి బాధ్యత అని వారి హక్కులు చట్టాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు యువత తదితరులు పాల్గొన్నారు.





# పాస్ పుస్తకాల జారీకి ఈకేవైసీ వేగవంతం

**- రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో జారీకి ఆదేశాలు**

**- జిల్లా ప్రగతిని వివరించిన జిల్లా కలెక్టర్**


**విశాఖపట్నం, ఏప్రిల్ 24, జయ జయహే**

గ్రామీణ మండలాల పరిధిలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో పట్టాదార్ పాసుపుస్తకాల జారీకి సంబంధించి ఈ-కేవైసీ ప్రక్రియను వేగవంతం చేసి మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆయన జిల్లాలో ప్రగతిని వివరించారు. ప్రస్తుత విధానాన్ని సమీక్షించి అవసరమైన మార్పులు చేస్తూ, లోపాలను సవరించి కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. స్పష్టమైన టైమ్ షెడ్యూల్ అమలు చేసి, పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తామని చెప్పారు. తప్పులను సవరించి ఈ-కెవైసీ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. వివిధ అంశాలపై సీనియర్ ఐఎస్ అధికారులు జయలక్ష్మి, సురేశ్ కుమార్, ప్రశాంతి, హరి జవహర్ లాల్.. రీసర్వే, పట్టాదారు పాసు పుస్తకాలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ల ఏర్పాటు, జలధార గురించి పలు సూచనలు చేశారు. జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, జీవీఎంసీ, రెవెన్యూ, సర్వే, డ్వామా, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 26 నుంచి వెంకన్న కళ్యాణ మహోత్సవాలు

**ఆస్తులు ఉన్న ఆదాయం సున్న.. భక్తులపైన ఆధారం**

**మాడుగుల ఏప్రిల్ 23 జయ జయహే**



మాడుగుల లో గల పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఈనెల 26వ తేదీ నుంచి నిర్వహించనున్నారు. మే రెండో తేదీ వరకు నిర్వహించే ఈ కళ్యాణ మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ ప్రధాన అర్చకులు అరవెల్లి రఘునాథచార్యులు కోరుతున్నారు. ఆలయాలు దేవాదాయ శాఖ పరిధిలో ఉండడంతో గత కొన్నేళ్ల నుంచి ఆలయ కమిటీలు లేకపోవడంతో స్థానికంగా గల కొంతమంది యువకులు ముందుకు వచ్చి ఉత్సవ కమిటీ గా ఏర్పడి స్వామివారి కల్యాణ మహోత్సవాలు ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రజల ఆదరాభిమానాలతోనే స్వామివారి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. పూర్వం మాడుగుల మహారాజు వారి పాలనలో ఈ ఆలయం పదిమంది అర్చకులు ఇతర సిబ్బందితో దేదీప్య మానంగా వెలిగింది. స్వామివారి ధూప దీప నైవేద్యాలు నిమిత్తం మహారాజ వారు 200 పైగా ఎకరాలు భూమినీ కేటాయించినప్పటికీ దాని నుంచి పైసా ఆదాయం లేకుండా పోయింది. అలాగే దేవదాయ శాఖ అధికారులు కూడా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో కనీసం ధూపదీప నైవేద్యాలుకి కానీ ఇలాంటి కళ్యాణ మహోత్సవాలకు కానీ ఎటువంటి నిధులు సమకూర్చడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ నేపథ్యంలో అన్ని ఉండి ఏమీ లేని వాడిగా భగవంతుడు మిగిలిపోతున్నాడు. మాడుగుల్లో దేవదాయ శాఖ పరిధిలోగల దేవాలయాలకు సుమారు 1200 ఎకరాలు భూ వసతి ఉన్నప్పటికీ వాటి వలన ఉపయోగం లేకుండా పోతుందని భక్తులు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తగు చర్యలు చేపట్టి ఆలయాలకు కమిటీలు ఏర్పాటు చేసి ఆలయాల వద్ద భూములు, ఆస్తుల వివరాలతో బోర్డు ఏర్పాటు చేసి వాటిపై పూర్తి అధికారం కమిటీలకు అప్పగించాలని భక్తులు కోరుతున్నారు. లేని ఎడల ఆస్తులన్నీ అన్యాక్రాంతమవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే అనేక భూములు అన్యాక్రాంతమై చేతులు మారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# నారాయణ వలసలో శక్తి టీం ప్రజా అవగాహనలు

**అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సేవలు**

**టెక్కలి ఏప్రిల్ 23 జయ జయహే**

గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన అత్యవసర సమయాల్లో పోలీస్ సేవలు అందించేందుకు టెక్కలి సబ్ డివిజన్ శక్తి టీం సారధ్యంలో పలు చైతన్య, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, ఇందులో భాగంగా కోటబొమ్మాలి మండలం నారాయణ వలస వారపు సంతలో పోలీస్ శక్తి టీం ప్రతినిధులు అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఎలాంటి సేవలను త్వరగా అందుకోవాలనే విషయాలపై స్థానికులకు అవగాహన కలిగించారు. పోలీస్ శాఖ సహాయక ఫోన్ నెంబర్లు, జాతీయ రహదారుల భద్రత హెల్ప్ లైన్ నెంబర్లు, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించే విధానాలు, మోటార్ వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించకూడదు, బాలికలకు వేధింపులు చేసేవారిపై చట్టరీత్యా చర్యలు, బాల్యవివాహాలు, గృహహింసలు, పల్లె ప్రాంతాల్లో జరగకూడదని ఇటువంటి అంశాలు పోలీస్ శాఖకు నేరుగా సమాచారం ఇచ్చేందుకు తగిన హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్లను 1033,181,112,1098, ,1091,హాజరైన ప్రజలకు శక్తి టీం తెలియజేయడమైనదని పోలీస్ శక్తి టీం ప్రతినిధులు ఎం గిరిధర్, డి శ్రీనివాసరావు, కే చామంతి, ప్రజలు పాల్గొన్నారు.

# దేవుని భూములు దెయ్యాలకా...!



## అప్పన్న భూములు గూగుల్‌కు ఇవ్వడంపై అభ్యంతరం

## సనాతన ధర్మం వల్లించే పవన్ నోరిప్పరేమని ప్రశ్న

## వైయస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆక్షేపణ

## విశాఖపట్నంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కేకే రాజు

**విశాఖపట్నం, ఏప్రిల్ 23, జయ జయహే :**


ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్య దైవం...సింహాచలం శ్రీ వరహా లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి చెందిన భూములను గూగుల్ సంస్థకు లీజుకు ఇవ్వడం తీవ్ర అన్యాయమని వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు అన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, తూర్పు నియోజక వర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావుతో కలిసి మాట్లాడారు. పరిశ్రమలకు తాము వ్యతిరేకం కాదని కానీ దేవాలయ భూములను కేవలం ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని, పరిశ్రమల కోసం ఇవ్వడం చట్టవిరుద్ధమన్నారు. దేవుని భూములను గూగుల్ వంటి సంస్థలకు కేటాయించడం భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆక్షేపించారు. రాంబిల్లిలో చంద్రబాబు గురువారం శంకుస్థాపన చేసిన రెన్యూ పవర్ ప్రాజెక్ట్‌కు వైయస్ జగన్ ప్రభుత్వం 2023 ఏప్రిల్ 4వ తేదీనే ఎంవోయూ చేసుకుందని గుర్తు చేశారు.

**పవిత్ర భూములు పరిశ్రమలకా....!**

సింహాచలం ఆలయానికి సంబంధించిన 160 ఎకరాలను 11 ఏళ్లకు లీజుకు ఇవ్వడం ద్వారా ఏటా రూ.26.45 కోట్ల చొప్పున, 11 ఏళ్లలో దాదాపు రూ.300 కోట్ల సొమ్ము ఆలయానికి జమ కానుందని ప్రభుత్వం లెక్కలు కట్టడం దారుణమన్నారు. గూగుల్ డేటాసెంటర్ కోసం ప్రభుత్వం వివిధ భూములు పరిశీలించినప్పుడు ఈ ఆలయానికి మధురవాడ వద్ద ఉన్న 106.47 ఎకరాలు లీజుకు ఇచ్చేలా జిల్లా కలెక్టర్ నోట్ సిద్ధం చేసి ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖకు ఇచ్చారని, ప్రస్తుతం ఆ భూముల్లో పూలు, కూరగాయలు పండించి స్వామివారికి నైవేద్యం అందిస్తున్న పవిత్ర భూములను పరిశ్రమలకు ఇవ్వడం సరైంది కాదన్నారు.

**పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుంది...!**

సింహగిరికి సంబంధించిన 106.40 ఎకరాల భూమి బీఆర్‌టీఎస్ రోడ్డుకు ఆనుకుని ఉందని, ఆ రోడ్డుకు 60 మీటర్ల దూరంలోనే ముడసర్లోవ రిజర్వాయర్ ఉందన్నారు. ఇది రోజు రోజుకు క్యాచ్‌మెంట్ కోల్పోయి అన్యాక్రాంతం అవుతోందని, దీనివల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. అలాగే విశాఖ నగరానికి తాగునీరు అందించే ప్రధాన వనరుల్లో ఇదొకటి. ఇలాంటి ప్రాంతంలో పరిశ్రమలు తీసుకువస్తే పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటుందని, ఇలాంటి పరిస్థితుల్లో ఈ భూములు గూగుల్ సంస్థకు ఇచ్చేందుకు ప్రభుత్వం ఎలా ఆలోచించిందో అర్థం కావడం లేదు. కూటమిలో భాగస్వామి అయిన పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం గురించి మాట్లాడుతుంటారని విశాఖ నడిబొడ్డున అప్పన్న స్వామికి జరుగుతున్న ఈ అన్యాయంపై చంద్రబాబును ఆయన ప్రశ్నించాలన్నారు.



# గూగుల్ డేటాకు భూములిచ్చిన రైతులకు

## పెండింగ్ హామీలు అమలు చేయాలి

## సీఎం చంద్రబాబును కోరిన ఎమ్మెల్యే గంటా

**విశాఖపట్నం, ఏప్రిల్ 23, జయ జయహే**

ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ కోసం భూములిచ్చిన రైతుల పెండింగ్ హామీల అమలుకు అధికారులకు సూచనలివ్వాలని సీఎం చంద్రబాబు నాయుడును భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ శంకుస్థాపన కోసం గురువారం అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలానికి వచ్చిన సీఎంను హెలిప్యాడ్ వద్ద ఎమ్మెల్యే గంటా స్వాగతం పలికారు. గూగుల్ డేటా సెంటర్ కు ఈనెల 28 న శంకుస్థాపన గురించి మాట్లాడారు. భూసేకరణ ప్రక్రియకు పూర్తి సహకారాన్ని అందించిన రైతుల డి.పట్టా భూములకు రిజిస్ట్రార్ మార్కెట్ విలువ కంటే ఎక్కువగా ఎకరానికి రూ.20 లక్షలకు పెంచడం పట్ల సంతోషంగా ఉన్నారన్నారు. భూములిచ్చిన రైతులకు.. ముందుగా చెప్పిన విధంగా పరిహారాన్ని అందజేయడం జరిగిందని గంటా చెప్పారు. రెండున్నర రెట్ల పరిహారంగా రూ.50 లక్షలు ప్రకటించినప్పటికీ, కొంత భూమి కావాలని రైతులు కోరారని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని గతంలో చెప్పగా ఎకరానికి 20 సెంట్ల చొప్పున భూమికి నగదు కాకుండా ప్రత్యామ్నాయ స్థలాన్ని ఇవ్వాలని ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. దాంతో పాటు ఔట్ సోర్సింగ్ ఉద్యోగం.. ఉపాధి నిమిత్తం షాపింగ్ కాంప్లెక్స్ లో షాపు.. ప్రకటించారన్నారు. అలాగే సి.ఎల్.డి.పి. కింద 520 మంది రైతులకు 3 సెంట్ల చొప్పున ఇంటి స్థలాలు ఇస్తామని చెప్పినందున దాని అమలు అంశాన్ని పరిశీలించి స్పష్టమైన ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు.



# ఆస్తి పన్ను వసూళ్లలో విశాఖ టాప్

## రాష్ట్ర స్థాయిలో జీవీఎంసీకి ప్రతిష్టాత్మక అవార్డు

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, ఏప్రిల్ 23, జయ జయహే :**

ఆస్తి పన్ను వసూళ్లలో రికార్డు స్థాయిలో ప్రగతి సాధించినందుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కు రాష్ట్ర స్థాయి లో ప్రతిష్టాత్మక అవార్డు, ప్రశంసా పత్రం లభించిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌హొతెలిపారు. గురువారం విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్--2026 పై నిర్వహించిన రాష్ట్ర స్థాయి కమిషనర్ల వర్క్‌షాప్ సందర్భంగా, 2025--26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను వసూళ్లలో మెరుగైన ఫలితాలు సాధించినందుకు జీవీఎంసీ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్ . సురేష్ కుమార్ , కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ పి .సంపత్ కుమార్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన రాష్ట్రస్థాయి అవార్డునుహొ, ప్రశంసా పత్రాన్ని జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ ఎస్ శ్రీనివాసరావు తో కలిసి తీసుకున్నట్టు వెల్లడించారు. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్ . సురేష్ కుమార్ , కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ పి. సంపత్ కుమార్ జీవీఎంసీని అభినందిస్తూ 2026- 27 లో కూడా విశాఖ నగర అభివృద్ధి దిశగా ఆస్తి పన్ను వసూళ్లను, కొత్తగా ఆస్తి పన్ను విధింపులలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి జీవీఎంసీ ఆర్థిక పరిపుష్టికి ,రాష్ట్ర అభివృద్ధికి మరింత ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని వారు పేర్కొన్నారని కమిషనర్ తెలియజేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీవీఎంసీ ఆస్తి పన్ను వసూళ్లలో గణనీయమైన పురోగతి సాధించిందని, సుమారు రూ. 90 కోట్ల పెరుగుదల లక్ష్యంగా తీసుకుని, అందులో రూ. 60 కోట్లు అదనంగా వసూలు చేయడం జరిగిందని, గత ఆర్థిక సంవత్సరంలో రూ. 510 కోట్ల వసూళ్లు నమోదు కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 110 కోట్ల వృద్ధితో మొత్తం వసూళ్లు పెరిగి 21.5 శాతం వృద్ధి రేటు నమోదు కావడం విశేషమన్నారు. ఈ అవార్డు సాధనకు జీవీఎంసీ అదన కమిషనర్ డివి రమణమూర్తి కార్యాచరణలో జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్ శ్రీనివాసరావు నిరంతర పర్యవేక్షణలో రెవెన్యూ విభాగం, ఫీల్డ్ సిబ్బంది ,పన్ను చెల్లింపుదారుల సమిష్టి కృషి ఫలితమని పేర్కొన్నారు. నగర అభివృద్ధికి ఆస్తి పన్ను వసూళ్లు కీలకమని, భవిష్యత్తులో మరింత సమర్థవంతమైన చర్యలతో వసూళ్లను పెంచేందుకు కృషి చేస్తామని కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు.

# ఘనంగా విలియం షేక్ స్పియర్ జయంతి వేడుకలు






**ఏఎస్ఆర్ జిల్లా, (జయ జయహే)**

మర్రిపాలెంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విలియం షేక్ స్పియర్ 642వ జయంతి మరియు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సీపట్నం డాన్ బోస్కో డిగ్రీ మరియు పీజీ కళాశాలకు చెందిన డాక్టర్ సిస్టర్ ఎడ్విన్ హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక ఉపన్యాసం ఇచ్చారు. ఆమె ఇంగ్లీష్ కమ్యూనికేషన్ నైపుణ్యాలను ఎలా మెరుగుపరుచుకోవాలో, దానికి అనుసరించాల్సిన దశలను వివరించారు. అలాగే షేక్స్పియర్ నాటకాలు మనిషి స్వభావం, భావోద్వేగాలను ప్రతిబింబించే అద్భుత ఉదాహరణలని తెలిపారు. ఇతర వనరుల వ్యక్తిగా డాన్ బోస్కో కళాశాలకు చెందిన ఈ-కామర్స్ మరియు రీజనింగ్ ఉపాధ్యాయుడు . పవన్ కళ్యాణ్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహిస్తూ, మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ ఇంగ్లీష్ సాహిత్యం ప్రాముఖ్యతను వివరించారు. ఆమె "ప్రపంచమంతా ఒక రంగస్థలం, అందులో మనుషులందరూ నటులే" అనే షేక్స్పియర్ ప్రసిద్ధ వ్యాఖ్యను ఉదహరించారు. ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ జి. మేరీ పుష్ప ఈ 642వ జయంతి వేడుకలను నిర్వహించేందుకు ప్రత్యేకంగా ముందడుగు వేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుగ్గా పాల్గొని, రోల్ ప్లేలు తదితర పోటీల్లో బహుమతులు అందుకున్నారు. కళాశాల ఉప ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.టి. మహాలక్ష్మి మరియు ఇతర అధ్యాపకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన డాక్టర్ కందుల

**విశాఖపట్నం (జయ జయహే)**



ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32 పవార్డు మాజీ కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఎప్పుడు ముందు ఉన్నారు.అధికారం ఉన్న లేకపోయినా సరే ప్రజలకు సేవలు చేస్తూ వారి అభిమానాన్ని చూరగొంతటున్నారు.ఈ క్రమంలోనే వార్డులో దేవాంగుల వీధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య వల్ల అక్కడ స్థానికులు కొన్ని రోజులుగా చాలా ఇబ్బందులు పడుతున్నారు.కందుల నాగరాజు దృష్టికి ఈ సమస్యను తీసుకువచ్చారు.వెంటనే ఆయన దీనిపై స్పందించి సంబంధిత అధికారుల కు ఈ విషయం తెలియజేశారు. సిబ్బంది ద్వారా డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ తాను ఎప్పుడు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని చెప్పారు.ఎవరికి ఎటువంటి సమస్యలు వచ్చినా దానిని పరిష్కరించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని వెల్లడించారు.ప్రజలకు సేవ చేయడం మాత్రమే తనకు తెలుసు అని చెప్పారు. ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకమవుతూ, వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ, తన పరిధి మేరకు వారికి సహాయం చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో యూజీడి వర్క్ ఇన్స్పెక్టర్ ఆర్.కిషోర్,సానిటరీ సెక్రటరీ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



# నాదెండ్ల భాస్కరరావు ఆత్మకు శాంతి చేకూరాలి

**చోడవరం ఏప్రిల్ 23 జయ జయహే**

జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తండ్రి, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర రావు మృతి చెందడం పట్ల చోడవరశీ జనసేన పార్టీ ఇన్చార్జి పివీఎస్ ఎన్ రాజు సంతాపం తెలిపారు. గురువారం నాదెండ్ల పార్థివ దేహాన్ని హైదరాబాద్ వారి స్వగృహంలో దర్శించి వారికి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ కి రాజు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.




# కివర్ల ఊబలు గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమం

**అనంతగిరి, జయ జయహే.**

అల్లూరి జిల్లా అనంతగిరి మండలం కివర్ల పంచాయితీ ఊబలా గ్రామంలో ఐసి డి ఎస్ సూపర్ వైజర్ ఎస్ సునీత ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీవీ సెల్ ఫోన్లను వాడటం వలన పిల్లలపై వచ్చే ప్రభావం తల్లితండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన నిర్వహించారు. ఫాస్ట్ ఫుడ్స్ తీసుకోవడం వలన అనర్థాలు ఊబకాయం వంటి పరిస్థితి ఏర్పడుతుందని సూచించారు. ఇంటి ఆహారంపై ప్రాముఖ్యత చూపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.



# ఘనంగా విలియం షేక్స్పియర్ జన్మదినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం, ఏప్రిల్ 23: (జయ జయహే )**

ప్రపంచవ్యాప్తంగా ఆంగ్ల భాషా దినోత్సవంగా నిర్వహించే విలియం షేక్స్పియర్ 462వ జన్మదినోత్సవాన్ని ఎంవీపీ కాలనీలోని లక్ష్మణ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీన్ వాన్ లూవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. చల్లా కృష్ణవీర్ అభిషేక్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ షేక్స్పియర్ సూక్తులలోని తాత్విక లోతును వివరిస్తూ, మాయ, వ్యక్తిత్వం, మానవ విధి వంటి అంశాలను భారతీయ ఆధ్యాత్మికతతో పోల్చి విశదీకరించారు. అదేవిధంగా, ప్రపంచవ్యాప్తంగా సంభాషణ, జ్ఞాన పంచకం, సాంస్కృతిక పరస్పర వినిమయంలో ఆంగ్ల భాష యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయులను ప్రేరేపిస్తూ, షేక్స్పియర్ సాహిత్యపు శాశ్వత ప్రాసంగికతను మరియు ఆంగ్ల భాష యొక్క ప్రాధాన్యతను ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ లక్ష్మణ్ పాల్గొన్నారు.

# వైసీపీ కిల్లర్ పార్టీ... దూరం పెట్టండి

మొదటి పేజీ తరువాయి...

భూమిపూజ నిర్వహించారు. రూ.5,400 కోట్లతో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ రాంబిల్లి పెట్టుబడులు పెట్టనుంది. సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్, హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యువబుల్ పవర్ ప్రాజెక్టు పనులకు సీఎం చంద్రబాబు భూమి పూజ చేశారు. రూ.4,200 కోట్లతో 6.5 గిగావాట్ల సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్, రూ.1200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యువబుల్ పవర్ ప్రాజెక్టును రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఈ రెండు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 2100 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. భూమిపూజ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."అనకాపల్లి జిల్లా భారీ పెట్టుబడులతో అభివృద్ధిని ఆకర్షిస్తోంది. పెట్టుబడుల్లో ఈ జిల్లా భారత్‌లోనే అగ్రస్థానానికి చేరుతుంది. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. ఇప్పుడు రూ.5,400 కోట్ల పెట్టుబడులతో రెన్యూ ఎనర్జీ సంస్థ 6.5 గిగావాట్ల ఇన్ గాట్ సోలార్ వేఫర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రంగారెడ్డి జిల్లా వెనుకబడిన ప్రాంతం. కానీ ఇప్పుడు ఆ జిల్లానే అత్యంత సంపద కలిగిన ప్రాంతంగా మారింది. విశాఖ సమీపంలోని అనకాపల్లి మరో రంగారెడ్డి జిల్లాగా తయారవుతుంది. కేంద్ర మాజీమంత్రి యశ్వంత్ సిన్హా కుమారుడు సుమంత్ సిన్హా ఈ సోలార్ వేఫర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాన్ని ఎంచుకుని వ్యాపారం మొదలు పెట్టారు... ఇప్పుడు పెట్టుబడులు పెట్టడానికి ఏపీని ఎంచుకున్నారు. రెన్యూ ఎనర్జీ కేంద్ర కార్యాలయాన్ని కూడా ఇక్కడే ఏర్పాటు చేయాలని ఆ సంస్థను కోరుతున్నాను. రెన్యూ ఎనర్జీనే కాదు... జాతీయ అంతర్జాతీయ సంస్థలను ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానిస్తున్నాం. ఏపీలో పెట్టుబడులు పెడితే సురక్షితంగా ఉంటాయి. ఏపీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నా. గడచిన 22 నెలల్లో 802 ఎంఓయూలు చేసుకున్నాం... వాటిపై నిరంతరం సంప్రదింపులు చేస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా అనుమతులు ఇస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ద్వారా సుపరిపాలన అందిస్తున్నాం. 2019-24 మధ్య పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు భయపడ్డారు. వేధింపులు, అవినీతి పెద్ద ఎత్తున జరిగింది. 2024లో మీరు వేసిన ఒక్క ఓటుతో ప్రజల్లో అభద్రత, ఆందోళనను తొలగించాం. ఎన్డీఏ బ్రాండ్‌తో ఏపీలో విశ్వాసం తిరిగి వచ్చింది. పరిశ్రమలకు, పెట్టుబడులకు భరోసా వచ్చింది. పారిశ్రామిక వేత్తలకు సహకరిస్తూ భూములు ఇచ్చిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఉత్తరాంధ్రలో ప్రతి రోజూ పెట్టుబడుల పండుగ. ఈ నెల 28 తేదీన 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేయబోతున్నాం. జూలైలో భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రాబోతోంది. లారస్ ల్యాబ్ రూ.5 వేల కోట్ల పెట్టుబడితో ముందుకు వస్తోంది. ప్రధాని మోదీ సహకారంతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. రైల్వే జోన్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నాం. విశాఖ-రాజమహేంద్రవరం మధ్య కార్గో కోసం నాలుగు రైల్వేలైన్ల స్పీడ్ రైల్ కారిడార్ వస్తోంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇతర రాష్ట్రాల నుంచే ఇక్కడికి వచ్చి ఉపాధి పొందే పరిస్థితి తెస్తాం. ఈ రెన్యూ ఎనర్జీ ప్లాంట్‌తో నన్ను విశ్వసించిన యువతకు ఉద్యోగాలు వస్తున్నాయి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**రెన్యూవబుల్ ఎనర్జీతో జాతి నిర్మాణం**

"అభివృద్ధి సూచికల్లో విద్యుత్ వినియోగం కూడా ఓ భాగం. ఎంత విద్యుత్ వినియోగిస్తే అంత అభివృద్ధి సాధించినట్టే. అందుకే రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. గత పాలకులు విధ్వంసం చేసిన ఆంధ్రప్రదేశ్‌ను పునర్నిర్మాణం చేయాలన్న లక్ష్యంతోనే కూటమి ప్రజా ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోంది. సీఐఐ భాగస్వామ్య సదస్సులో రెన్యూ ఎనర్జీ వేలకోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఇప్పటికే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. రాంబిల్లిలో సౌర ఫలకాలు తయారవుతాయి. విద్యుత్ సంస్కరణల్ని ప్రారంభించింది మేమే. ఆ ఫలితాలు అందరికీ అందుతున్నాయి. ఏపీలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 90 గిగావాట్ల మేర విద్యుత్ ఉత్పత్తి చేసేలా పనులు గ్రౌండ్ అయ్యాయి. రూ.5.95 లక్షల కోట్లు ఈ రంగంలో పెట్టుబడులు వచ్చాయి., ఎంఓయూలు సిద్ధమైపోయాయి. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు వస్తోంది. గ్రీన్ ఈవీ వాహనాలు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాం. ఆర్టీసీ కూడా 1,050 బస్సులు తీసుకువస్తోంది. భవిష్యత్తులో ఆర్టీసీ బస్సులన్నీ ఈవీ బస్సులే. పేదలకు కూడా ఆర్టీసీ బస్సుల్లో తిరిగే సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తాం. రాష్ట్రంలో 5 వేల ఛార్జింగ్ స్టేషన్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయబోతున్నాం. ప్రతీ ఇంటిపైనా విద్యుత్ ఉత్పత్తి కోసం పీఎం సూర్యఘర్ కింద సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకోవాలి. 40 లక్షల ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అటు రైతులు కూడా పీఎం కుసుమ్ కింద సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేసుకోవాలి. ఎక్కడ ఉత్పత్తి చేసిన విద్యుత్ అక్కడే వాడుకునే పరిస్థితి ఉంటే ట్రాన్స్ మిషన్ నష్టాలు కూడా ఉండవు. రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పత్తి అంటే... జాతి నిర్మాణమే. అలాంటి మంచి కార్యక్రమానికి సహకరిస్తున్న రెన్యూ సంస్థను అభినందిస్తున్నాను. ప్రస్తుతం యుద్ధం జరుగుతోంటే... గ్యాస్ కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దేశీయంగానే విద్యుత్ ఉత్పత్తి సహా ఇతర అంశాల్లో మనం ముందంజలో ఉంటే... అంతర్జాతీయంగా వచ్చే ఇబ్బందులను తట్టుకునే పరిస్థితి ఉంటుంది. అందుకే ప్రధాని మోదీ రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నారు."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**గత ప్రభుత్వ తప్పులను సరి చేస్తున్నాం...**

"పేదల ప్రయోజనాల కోసమే ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలకు సుపరిపాలన అందేలా చర్యలు తీసుకుంటున్నాం. విద్యుత్ రంగం సహా వివిధ వ్యవస్థల్లో గత ప్రభుత్వ తప్పిదాలు సరి చేస్తున్నాం. 2019-24లో పీపీఏలు రద్దు చేసి, నిర్వహణా లోపంతో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ వ్యవస్థను ధ్వంసం చేశారు. పీపీఏల రద్దు కారణంగా విద్యుత్ వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజాధనం కట్టాల్సి వచ్చింది. ప్రజలపై రూ. 32 వేల కోట్ల భారాన్ని గత పాలకులు వేశారు. ట్రూ అప్ ఛార్జీలు పేరుతో భారీగా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేశారు. గత పాలకులు వేసిన ట్రూ అప్ ఛార్జీలను... మేం చరిత్రలో తొలిసారిగా ట్రూ డౌన్ అమలు చేశాం. దీంతో పాటు ట్రూ అప్ భారాన్ని కూడా ప్రజలపై మోపకుండా ప్రభుత్వమే భరిస్తోంది. రూ.15,795 కోట్లు ఛార్జీల భారం పెంచకుండా ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే నిలబెట్టుకుంటున్నాం. ఇప్పుడు మళ్లీ చెబుతున్నాం... విద్యుత్ ఛార్జీలను ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచం. గత పాలకులు ఎక్కువ వడ్డీలకు అప్పులు తెచ్చారు. వాటిని రీషెడ్యూలు చేస్తున్నాం. అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నాం. రాజధాని అమరావతి నిర్మాణంతో రాష్ట్ర దశాదిశ మారుతుంది. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. విశాఖ సహా 9 జిల్లాలు, అమరావతి కేంద్రంగా పశ్చిమగోదావరి నుంచి ప్రకాశం వరకూ, తిరుపతి కేంద్రంగా రాయలసీమ అంతటా వివిధ రీజియన్లుగా అభివృద్ధి చేస్తాం. 2047 స్వర్ణాంధ్రతో హెల్తీ వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం"అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**హత్యలు చేస్తారు... సాక్షుల్ని బెదిరిస్తారు...**

"మంచి కార్యక్రమాలు... శుభ దినాల్లో కూడా తప్పుడు పనులు చేసే వారిని... దుర్మార్గులను గుర్తు చేసుకోవాలి. అలాంటి వారి విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి కాబట్టి... చెప్పాల్సి వస్తోంది. నేరాలు ఘోరాలు చేసే ఓ పార్టీ రాష్ట్రంలో అరాచకాలు చేస్తోంది. వివేకా హత్య తరహాలోనే కడపలో దస్తగిరి అనే వ్యక్తిని హత్య చేశారు. జగన్ మోహన్ రెడ్డి మేనమామకు ప్రధాన అనుచరుడు ఆస్తుల కోసం పెద్ద దస్తగిరిని చంపేశారు. డబ్బు కోసం, ఆస్తుల కోసం సొంత మనుషుల్ని సైతం కడతేర్చే కిల్లర్ పార్టీ అది. ఇలాంటి మోసగాళ్లపై నిరంతరం కన్నేసే ఉంచుతున్నాం. ప్రస్తుతం నేరస్థులతో రాజకీయం చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. డ్రైవర్‌ను హత్యచేసి డోర్ డెలివరీ చేసిన వ్యక్తిని ఎమ్మెల్సీగా చేశారు. ఇప్పుడు మళ్లీ అతనే సాక్షుల్ని బెదిరించే స్థాయికి చేరాడు. అలాంటి రాజకీయ పార్టీ ఐడియాలజీని ప్రజలు అర్థం చేసుకోవాలి. ఇలాంటి పార్టీలు సమాజానికి దూరం కావాలి. అధికారంలోకి వస్తే నరికేస్తాం, చంపేస్తాం, పెట్టుబడి దారులను తరిమేస్తాం అని బెదిరించే పార్టీలు మనకెందుకు..? అయినా వాళ్ల బెదిరింపులకు కాలం చెల్లింది. ఫ్లెక్సీలకు రక్తాభిషేకాలు చేసి అభద్రతా భావం సృష్టించే వాళ్లు రాజకీయాల్లో అవసరమా...? రాష్ట్రంలో మంచి జరుగుతోంటే... కిల్లర్ పార్టీకి ఫ్రస్ట్రేషన్ పెరిగిపోతోంది. నాడు ఉత్తరాంధ్రలో ప్రొక్లయినర్ తో కూల్చివేతలు జరిగేవి. నేడు అవే ప్రొక్లయినర్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. నాడు ఉత్తరాంధ్ర ప్రాంతంలో భూములను కబ్జాలు చేశారు. తప్పుడు రిజిస్ట్రేషన్లు చేశారు. కానీ నేడు అవే భూముల్లో ప్రపంచ స్థాయి కంపెనీలు వస్తున్నాయి... రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నాయి... శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రకృతి వనరులు దోచిన పాలకులకు... ప్రకృతి వనరులను సంపదగా మార్చే ప్రభుత్వాలకు మధ్యనున్న తేడాను ప్రజలంతా గమనించాలి."అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఛైర్మన్ సుమంత్ సిన్హా, జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## రాత్రి పూట జుట్టుకు నూనె పెడితే ఏం జరుగుతుందంటే..?

జుట్టుకు నూనె పెట్టేవారి సంఖ్య చాలా తక్కువ. జుట్టు విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. జుట్టు ఆరోగ్యంగా, పొడుగ్గా, ఒత్తుగా పెరగాలంటే అంత ఈజీగా కాదు. ముఖ్యంగా జుట్టుకు పెట్టే ఆయిల్ విషయంలో మరింత కేర్ అవసరం. జుట్టు పెరగడానికి ఆయిల్ చక్కగా ఉపయోగ పడుతుంది. జుట్టు ఆరోగ్యంగా ఉంచడంలో నూనె ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఆడ, మగ ప్రతీ ఒక్కరూ జుట్టుకు నూనె ఖచ్చితంగా పెట్టాలి. చాలా మంది రాత్రి పూట హెయిర్‌కి ఆయిల్ అప్లై చేస్తూ ఉంటారు. నిజానికి రాత్రి పూట ఆయిల్ పెట్టడం చాలా మంచిదని నిపుణులు కూడా చెబుతూ ఉంటారు. మరి రాత్రి పూట జుట్టుకు ఆయిల్ పెట్టడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

**సిల్కీగా ఉంటుంది:**

రాత్రి పూట హెయిర్ పెట్టడం వల్ల జుట్టుకు మంచి పోషణ అందుతుంది. దీంతో మీ జుట్టు మెరుపుతో ఉంటుంది. జుట్టుకు నూనె పెట్టి కాసేపు నెమ్మదిగా మసాజ్ చేయాలి. ఆయిల్ పెట్టి వెంటనే పడుకోకూడదు. మీరు పడుకునే ఓ రెండు గంటల ముందు ఆయిల్ పెట్టండి. ఇలా చేయడం వల్ల తల దిండుకు ఆయిల్ అంటుకోకుండా ఉంటుంది.

**పొడిబారకుండా హైడ్రేట్‌గా ఉంటుంది:**

చర్మం మాత్రమే కాదు.. జుట్టు కూడా పొడిబారుతుంది. జుట్టుకు కూడా మంచి పోషణ అందించడం చాలా అవసరం. కాబట్టి రాత్రి పూట ఆయిల్ పెట్టడం కుదుళ్లకు పోషణ అంది పొడిబారే సమస్య తగ్గుతుంది. దీని వల్ల జుట్టు మెత్తగా, మెరుస్తూ ఉంటుంది. జుట్టుకు తెగిపోకుండా ఉంటుంది.

**జుట్టు పెరుగుతుంది:**

రాత్రి పూట జుట్టుకు ఆయిల్ పెట్టడం వల్ల బాగా పెరుగుతుంది. కేవలం కుదుళ్లకే కాకుండా చివర్లకు కూడా అప్లై చేయాలి. ఇలా చేయడం చివర్లు చిట్లడం, జుట్టు విరిగిపోవడం తగ్గుతుంది. రాత్రంతా కుదుళ్లకు మంచి పోషణ అందుతుంది. దీంతో కుదుళ్లు బలంగా, దృఢంగా తయారవుతాయి.

**గోరు వెచ్చటి నూనె:**

రాత్రి పూట మీరు ఆయిల్ పెట్టాలి అనుకుంటే.. డబుల్ బాయిలింగ్ పద్ధతిలో మీరు ఏ ఆయిల్ పెట్టుకుంటారో దాన్ని వేడి చేసి.. దానికి విటమిన్ ఇ క్యాప్సూల్స్ పట్టించి రాస్తే.. మంచి రిజల్ట్ ఉంటుంది. ఇది కుదరకపోతే సాధారణ నూనె అయినా రాసుకోవచ్చు.

# అతిగా తింటున్నారా..?

## ఇలా చెక్ పెట్టండి

ఆకలి లేకపోయినా బోర్‌గా ఉందనో, ఒంటరితనంతోనో, ఒత్తిడితోనో కొందరు అతిగా తినేస్తుంటారు. దీంతో శరీరంలో కేలరీలు ఎక్కువయి బరువు పెరుగుతారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. అందుకే ఇలా ఎక్కువ తినడాన్ని తగ్గించుకునేందుకు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అనుసరించేందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి. అవేమిటంటే...



- ఒత్తిడిని తగ్గించే ఆహారాన్ని తీసుకోవాలి. ఎక్కువ తినకుండా ఉండేలా ఇతర అలవాట్ల వైపు అంటే వాకింగ్, వ్యాయామాలు చేయడం, పుస్తకాలు చదవడం, స్నేహితులకు ఫోను చేసి మాట్లాడడం వంటి వాటిని చేయాలి. ఇలా చేస్తే ఒత్తిడి వల్ల అతిగా తినే అలవాటు తగ్గుతుంది.
- బోరుగానో, ఒత్తిడిగానో ఉన్నప్పుడు ఖాళీగా కూర్చోకుండా ఏదో ఒక పని పెట్టుకుంటే తిండి మీద ధ్యాస పోదు.
- జంక్ ఫుడ్ అనారోగ్యకరం. అందుకే వాటిని ఇంట్లో అందుబాటులో ఉండనివ్వద్దు. బిస్కట్లు, చిప్స్ వంటివి తినకుండా ఆరోగ్యకరమైన పదార్థాలను ఇంట్లో వండుకుని తింటే శరీరానికి మంచిది. ఇలా మీకు కావలసినవి మీరే వండుకోవడం వల్ల టైమ్ హాయిగా గడిచిపోతుంది. తోచకపోవడంగాని, ఒంటరితనం వంటివి మీ దరిచేరవు.
- రోజూ ఏడెనిమిది గంటల పాటు తప్పనిసరిగా నిద్ర పోవాలి. నిద్ర లేమి వల్ల కూడా ఆకలి ఎక్కువవుతుంది. ఏదో ఒకటి తినాలనే క్రేవింగ్ పెరుగుతుంది. స్లీపింగ్ టైమింగ్స్ కచ్చితంగా పాటించాలి. నిద్ర ఆలస్యంగా పోవడం వల్ల డిన్నర్ తర్వాత ఏదో ఒక చిరుతిళ్లు తింటుంటాం. అది మంచిది కాదు. అందుకే తొందరగా పడుకోవడం శరీరానికి చాలా మంచిది.
- ఆరోగ్యకరమైన స్నాక్స్ ను ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలి. పండ్లు, నట్స్, గింజలు, కాయగూరలు, చిరుధాన్యాల వంటివి దగ్గర పెట్టుకోవాలి.
- మీ ఆహారపు అలవాట్లను గమనించుకుంటుండాలి. ఆకలిని బట్టి ఆహారాన్ని తీసుకోవాలి. ఆకలి అనిపించనపుడు తినకుండా ఉండడం మంచిది. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల వల్ల శరీరం ఫిట్ గా ఉంటుంది.

For a pure tomorrow... జయహో

## సల్మాన్, వంశీ పైడిపల్లి
# మూవీకి క్లాప్




బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్, టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్టఎ స్‌వి63 ముంబైలో ఘనంగా ప్రారంభమైంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అధికారిక వీడియోను చిత్ర యూనిట్ విడుదల చేసింది. దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇది సల్మాన్ ఖాన్ కెరీర్‌లోనే ఒక ప్రత్యేకమైన యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఉండబోతోందని సమాచారం. ఇక మొదటిసారి సల్మాన్ ఖాన్‌ను వంశీ పైడిపల్లి డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇందులో లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తోంది.


## కొత్త గృహంలోకి ప్రవేశించనున్న
# అల్లు అర్జున్
### జూబ్లీహిల్స్‌లో ఖరీదైన ఇంటి నిర్మాణం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో తన క్రేజ్‌ను రోజు రోజుకు పెంచుకుంటూ, సంపాదనలోనూ కొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. 'పుష్ప' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన, సినిమాల ద్వారా మాత్రమే కాకుండా బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు, భారీ రెమ్యునరేషన్లతో టాలీవుడ్‌లో అత్యధిక ఆదాయం పొందుతున్న నటులలో ఒకరిగా నిలిచారు. ఈ విజయాలకి తగ్గట్టుగానే ఆయన జీవనశైలిని కూడా విలాసవంతంగా తీర్చిదిద్దుకుంటున్నారు. ఇప్పటికే సినీ రంగంలోనే కాకుండా వ్యాపార రంగంలో కూడా అడుగుపెట్టిన బన్నీ, 'అల్లు స్టూడియోస్' నిర్మాణంతో తన విజన్‌ను చూపించారు.

ఇప్పుడు అదే స్థాయిలో తన వ్యక్తిగత జీవితంలో కూడా ఓ భారీ ప్రాజెక్టును పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన జూబ్లీహిల్స్‌లో ఆయన నిర్మిస్తున్న కొత్త మేన్షన్ ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపికగా మారింది.ఈ లగ్జరీ హౌస్ సుమారు 4 వేల చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మితమవుతోంది. అత్యాధునిక సదుపాయాలు, ప్రీమియం ఇంటీరియర్స్, ప్రత్యేక డిజైన్‌లతో ఈ ఇంటిని అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ముఖ్యంగా ఈ మేన్షన్ నిర్మాణానికి దాదాపు రూ.80 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఇది పూర్తయితే జూబ్లీహిల్స్‌లోనే అత్యంత ఖరీదైన మరియు స్టైలిష్ ఇళ్లలో ఒకటిగా నిలవనుంది. ఈ మేన్షన్ మరో ప్రత్యేకత ఏమిటంటే, ఇది మెగాస్టార్ చిరంజీవి నివాసానికి సమీపంలోనే ఉండటం.సినీ కుటుంబం మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈ ఇంటి లొకేషన్ కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. ప్రస్తుతం ఈ నిర్మాణం తుదిదశకు చేరుకోగా, ఈ ఏడాది చివర్లో అల్లు అర్జున్ తన కుటుంబంతో కలిసి గృహప్రవేశం చేయనున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ నిర్మిస్తున్న ఈ కొత్త మేన్షన్ కేవలం ఒక ఇల్లు మాత్రమే కాదు.. ఆయన సాధించిన విజయాలకు ప్రతీకగా నిలిచే ఒక ల్యాండ్‌మార్క్‌గా మారబోతోందని అభిమానులు భావిస్తున్నారు.

## కేజీఎఫ్3పై
# యష్ క్లారిటీ



కన్నడ సినీ పరిశ్రమ స్థాయిని పెంచిన 'కేజీయఫ్' ఫ్రాంచైజీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో, హీరో యష్ ప్రధాన పాత్రలో వచ్చిన 'కేజీయఫ్ చాప్టర్ 1', 'కేజీయఫ్ చాప్టర్ 2' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించాయి. ఈ రెండు భాగాల విజయంతో మూడో భాగం 'కేజీయఫ్ 3'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 'కేజీయఫ్ 2' చివర్లో కథను పూర్తిగా ముగించకుండా వదిలేయడం వల్ల మూడో భాగం తప్పకుండా వస్తుందనే నమ్మకం అభిమానుల్లో ఏర్పడింది. ఇదే విషయంపై తాజాగా హీరో యష్ స్పందిస్తూ... 'కేజీయఫ్ 3' ఖచ్చితంగా ఉంటుందని స్పష్టం చేశారు. అయితే ఈ సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుంది, ఎప్పుడు విడుదలవుతుంది అన్న విషయంపై మాత్రం ఆయన స్పష్టత ఇవ్వలేదు. యష్ తెలిపిన ప్రకారం, ఈ ప్రాజెక్ట్‌కు ఇంకా సమయం పడే అవకాశముంది. దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో తరచూ ఈ సినిమా గురించి చర్చలు జరుగుతున్నాయని, సరైన సమయం వచ్చినప్పుడు ఈ ప్రాజెక్ట్ మొదలవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఇద్దరూ తమ తమ ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్ల 'కేజీయఫ్ 3' ఆలస్యమవుతోందని సమాచారం. ప్రస్తుతం యష్ వరుసగా భారీ చిత్రాల్లో నటిస్తున్నారు. 'టాక్సిక్', 'రామాయణ పార్ట్ 1', 'రామాయణ పార్ట్ 2' వంటి ప్రాజెక్టులు సెట్స్‌పై ఉన్నాయి. మరోవైపు ప్రశాంత్ నీల్ కూడా జూనియర్ ఎన్టీఆర్‌తో 'డ్రాగన్' సినిమా చేస్తూ బిజీగా ఉన్నారు. అదేవిధంగా 'సలార్ 2' కూడా ఆయన ప్లాన్‌లో ఉంది. ఈ పరిస్థితుల్లో ఇద్దరి షెడ్యూల్స్ కలిస్తేనే 'కేజీయఫ్ 3' ముందుకు సాగే అవకాశం ఉంది.



# సిటాడెల్-2 సీజన్‌లో ప్రియాంక చోప్రా

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, హాలీవుడ్ నటుడు రిచర్డ్ మాడెన్ ప్రధాన పాత్రల్లో నటించిన యాక్షన్ స్పై థ్రిల్లర్ సిరీస్ 'సిటాడెల్' రెండో సీజన్‌కు సంబంధించి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సిరీస్ అధికారిక ట్రైలర్‌ను విడుదల చేస్తూ.. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న స్ట్రీమింగ్ తేదీని ప్రకటించింది. ఈ సిరీస్‌ను మే 6 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ప్రకటించింది. ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళ భాషల్లో ఈ సిరీస్ అందుబాటులోకి రాబోతోంది. ఈ రెండో సీజన్ ట్రైలర్ గమనిస్తే.. ఫస్ట్ పార్ట్ కంటే ఇందులో మరింత యాక్షన్ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. నాడియా సిన్ (ప్రియాంక), మేసన్ కేన్ (రిచర్డ్) మరియు బెర్నార్డ్ ఓర్లిక (స్టాన్లీ టుచి) తమ గతాన్ని గుర్తుకు తెచ్చుకుంటూనే, సిటాడెల్ సంస్థను నాశనం చేసిన క్రూరమైన 'మాంటికోర్' నెట్‌వర్క్ నుంచి ప్రపంచాన్ని రక్షించే భారీ మిషన్‌లో తలపడబోతున్నారు. హాలీవుడ్ ప్రముఖులు జాక్ రేనర్, మ్యాట్ బెర్రీ వంటి వారు కొత్తగా ఈ సీజన్‌లో భాగం కాగా, రూసో బ్రదర్స్ నిర్మాణ విలువలు ఈ సిరీస్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాయి. ప్రస్తుతం రాజమౌళి మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న 'వారణాసి' సినిమా షుటింగ్‌లో ప్రియాంక చోప్రా బిజీగా ఉన్నప్పటికీ, ఆమె తన గ్లోబల్ ప్రాజెక్ట 'సిటాడెల్'తో అంతర్జాతీయ స్థాయిలో మరోసారి తన సత్తా చాటడానికి సిద్ధమైంది.

## పెద్ది మూవీలో
# శృతి స్పెషల్ సాంగ్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది'కి సంబంధించిన తాజా అప్‌డేట్ టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాలోని స్పెషల్ సాంగ్ కోసం ప్రముఖ హీరోయిన్ శృతి హాసన్‌ని ఎంపిక చేసినట్లు సమాచారం. ఇప్పటికే పలువురు హీరోయిన్ల పేర్లు వినిపించినా చివరకు ఈ అవకాశాన్ని శృతి హాసన్ దక్కించుకున్నట్లు టాక వినిపిస్తోంది. ఈ స్పెషల్ సాంగ్ షూటింగ్ త్వరలోనే ప్రారంభమై, తక్కువ సమయంలో పూర్తయ్యేలా చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సినిమాకు హైలైట్‌గా నిలిచే ఈ పాటలో శృతి హాసన్ గ్లామర్, స్టెప్పులు ప్రత్యేక ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక శృతి హాసన్‌కు స్పెషల్ సాంగ్స్ కొత్తేమీ కాదు. గతంలోనే రామ్ చరణ్‌తో కలిసి 'ఎవడు' సినిమాలో 'పింపుల్ డింపుల్' పాటలో సందడి చేసిన విషయం తెలిసిందే. అలాగే మహేశ్ బాబు నటించిన 'ఆగడు' సినిమాలో కూడా ఆమె ప్రత్యేక గీతంలో మెరిసి ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు 'పెద్ది'లో మరోసారి స్పెషల్ సాంగ్‌తో రాబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు ఉండగా శృతి హాసన్ ఎంట్రీతో మరింత హైప్ పెరిగే అవకాశముంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న 'పెద్ది' సినిమా నుంచి త్వరలోనే ఈ స్పెషల్ సాంగ్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ఈ పాట ఎలా ఉండబోతుందో శృతి హాసన్ ఏ రేంజ్‌లో ఆకట్టుకుంటుందో చూడాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'ఉప్పెన' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రం పెద్ది కావడంతో ఈ ప్రాజెక్టపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె తెలుగులో చేస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఇది ఒకటిగా నిలుస్తోంది.

# మెక్సికో ఈవెంట్‌లో 'వారణాసి' ప్రదర్శన



రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'వారణాసి'. ఈ సినిమా కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్తను ఎస్ఎస్ కార్తికేయ పంచుకున్నారు. మెక్సికోలో జరగనున్న ఓ సినీ వేడుకలో ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మెక్సికో వేదికగా ఏప్రిల్ 24 నుంచి 26 వరకు జరగనున్న కామిక్ కాన్ ఎక్స్‌పీరియన్స్ లో 'వారణాసి'కి సంబంధించిన ఎక్స్‌క్లూజివ్ కంటెంట్‌ను ప్రదర్శించనున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మేకింగ్ వీడియోలు, బిహైండ్ ది సీన్స్‌తో పాటు కొన్ని కీలకమైన సన్నివేశాలతో కూడిన గ్లింప్స్‌ను ప్రేక్షకులకు చూపించనున్నారు. ఈ వేడుకకు కార్తికేయ హాజరుకానుండగా.. రాజమౌళి ప్రత్యేక వీడియో సందేశంతో అక్కడి అభిమానులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో విడుదల కానుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్ జరుగుతోంది. అంతర్జాతీయస్థాయిలో భారతీయ సినిమా సత్తాను చాటేలా ఈ సినిమాను రాజమౌళి అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందిస్తున్నారు. మహేశ్‌కు జోడీగా ప్రియాంక చోప్రా నటిస్తున్నారు.

## ఉజ్జయిని నేపథ్యంలో...
# మల్టీస్టారర్



మరొక మల్టీస్టారర్ సినిమాకి రంగం సిద్ధమైంది. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా హిందీ, తెలుగు తారల కలయికగా రూపొందనుంది. ప్రముఖ హిందీ హీరో అక్షయ్‌కుమార్, తెలుగు నటుడు రానా దగ్గుబాటి ఇందులో కథానాయకులు. మరొక అగ్ర తారకూ ఇందులో చోటుందని తెలుస్తోంది. భారతదేశంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన ఉజ్జయిని నేపథ్యంలో కథని సిద్ధం చేశారు చందు. హిస్టారికల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమాని భారీ హంగులతో కరణ్‌జోహార్ తన ధర్మ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మించనున్నారు. భక్తి, చరిత్ర, థ్రిల్లింగ్ అంశాలతో ముడిపడిన కథల్ని తెరకెక్కించడంలో సిద్ధహస్తులు చందు మొండేటి. ఆయన ఇదివరకు తెరకెక్కించిన 'కార్తికేయ', 'కార్తికేయ 2' చిత్రాలు ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. 'కార్తికేయ 2' పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని అలరించి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈసారి మరింత భారీగా సినిమాని రూపొందించనున్నట్టు తెలుస్తోంది. విజయంతమైన 'తండేల్' తర్వాత చందు మొండేటి తెరకెక్కిస్తున్న సినిమా ఇదే.

Publisher Suresh Peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com